
# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!
WWW.SUBHODAYAMDAILY.COM
హైదరాబాద్ : సంపుటి : 01, సంచిక : 178, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) గురువారం - 05 - సెప్టెంబర్ - 2024

# విజయవాడ వరదలపై రేవంత్ రెడ్డి.. తప్పు ఎవరిది

- 5,458 కోట్ల రూపాయల మేర నష్టం సంభవించింది
- రెండు రాష్ట్రాల్లో వరద నష్టాల గురించి అంచనా వేస్తే ఎక్కడ ఎక్కువ జరిగిందనేది తెలుస్తుంది
- అటు ఏపీలో, ఇటు తెలంగాణలో భారీ వర్షాలు, వరదల వల్ల ఎంత మేర నష్టం జరిగింది
- దీన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలనీ కేంద్రానికి విజ్ఞప్తి
- వరదల వల్ల ఏపీలో భారీగా నష్టం జరగడం బాధాకరమని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

హైదరాబాద్ : కనివినీ ఎరుగని విధంగా సంభవించిన విపత్తు.. రెండు తెలుగు రాష్ట్రాలను అల్లకల్లోలానికి గురి చేసింది. అతి భారీ వర్షాల వల్ల ఏపీ, తెలంగాణ దారుణంగా దెబ్బతిన్నాయి. పలు ప్రాంతాలు నీట మునిగాయి. పల్లెలు, పట్టణాలు అనే తేడా ఉండట్లేదు. నదులు, చెరువులు ఏకం అయ్యాయి. జనావాసాలన్నీ జలమయం అయ్యాయి. ప్రత్యేకించి- రాజధాని అమరావతి మొత్తం నీట మునిగింది. విజయవాడలో ఇదే పరిస్థితి నెలకొంది. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో వరద ఉధృతి నెలకొంది. వేలాదిమందిని ముంపు ప్రాంతాల నుంచి సురక్షిత ప్రదేశాలకు తరలించారు అధికారులు. అదే తరహా పరిస్థితులు తెలంగాణలోనూ ఏర్పడ్డాయి. ప్రత్యేకించి- ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, సూర్యాపేట్ జిల్లాలు దారుణంగా దెబ్బతిన్నాయి. విజయవాడలో బుడమేరు తరహాలోనే ఖమ్మంలో మున్నేరు వాగు పొంగిపొర్లింది. ఈ నగరాన్ని ముంచెత్తింది. మున్నేరు ఉధృతికి పలు కాలనీలు జలమయం అయ్యాయి. గతంలో ఎప్పుడూ లేనివిధంగా గరిష్ఠంగా 28 అడుగుల ఎత్తులో మున్నేరు వాగు ప్రవహించింది. రెండో ప్రమాద హెచ్చరికను సైతం జారీ చేయాల్సిన పరిస్థితి నెలకొంది. దీని ధాటికి సగం ఖమ్మం నీట మునిగింది. ప్రకాశ్ నగర్ జలదిగ్బంధంలో చిక్కుకుంది. నగరం నడిబొడ్డున అయిదు అడుగుల నీరు ప్రవహిస్తోంచిందంటే దీని తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ పరిస్థితుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయా జిల్లాల్లో పర్యటించారు. వరద సహాయక, పునరావాస చర్యలను స్వయంగా పర్యవేక్షించారు. జిల్లా కలెక్టర్లతో సమావేశం అయ్యారు. 5,458 కోట్ల రూపాయల మేర నష్టం సంభవించిందని, దీన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలనీ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఏపీ వరదలపై రేవంత్ రెడ్డి స్పందించారు. ఖమ్మం, ఉమ్మడి కృష్ణా జిల్లాలు కవల పిల్లల్లాంటివని వ్యాఖ్యానించారు. ఈ రెండు జిల్లాల్లో ఒకేరకమైన తీవ్రతతో కూడిన వర్షం పడిందని, ఒకే రకమైన వరద ప్రభావిత పరిస్థితులు నెలకొన్నాయని గుర్తు చేశారు. అటు ఏపీలో, ఇటు తెలంగాణలో భారీ వర్షాలు, వరదల వల్ల ఎంత మేర నష్టం జరిగిందనేది అంచనా వేయాలని రేవంత్ రెడ్డి అన్నారు. తాము ప్రతి క్షణం అప్రమత్తతతో ఉంటూ పని చేశామని చెప్పారు. రెండు రాష్ట్రాల్లో వరద నష్టాల గురించి అంచనా వేస్తే ఎక్కడ ఎక్కువ జరిగిందనేది తెలుస్తుందని అన్నారు. వరదల వల్ల ఏపీలో భారీగా నష్టం జరగడం బాధాకరమని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో నష్టం జరిగినా, తాము ప్రతిక్షణం అప్రమత్తంగా ఉంటూ పని చేశామని ఆయన పునరుద్ఘాటించారు. తెలంగాణ ప్రభుత్వం ఎంత అప్రమత్తంగా ఉందనేది.. ఏపీలో జరిగిన వరద నష్టం గురించి అంచనా వేస్తే సరిపోతుందని అన్నారు.



## హైడ్రా పేరుతో డబ్బులు వసూలు చేస్తే సమాచారం ఇవ్వండి




- పాత నోటీసులు చూపించి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు
- పలుచోట్ల బాధితులు ఫిర్యాదులు చేశారన్న ఏసీబీ
- డబ్బులు డిమాండ్ చేస్తే టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచన

హైదరాబాద్ : హైడ్రా అధికారులమని చెప్పి ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని ఏసీబీ (అవినీతి నిరోధక శాఖ) తెలిపింది.

## రాహుల్ గాంధీతో వినేశ్ ఫోగాట్ భేటీ.. హరియాణా అసెంబ్లీ ఎన్నికల వేళ ఆసక్తికర పరిణామం




- వినేశ్, బజరంగ్ పూనియా కాంగ్రెస్ లో చేరతారంటూ ప్రచారం
- అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తారని ఊహాగానాలు
- ప్యారిస్ ఒలింపిక్స్ లో అద్భుత ప్రదర్శన చేసిన ఫోగాట్

## వరద బాధితులకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీల నెల జీతం విరాళం

- వరద బాధితులను ఆదుకోవాలని కేసీఆర్ నిర్ణయించారన్న హరీశ్ రావు
- సర్వం కోల్పోయిన ప్రజలకు అండగా నిలవాలని నిర్ణయించినట్లు వెల్లడి
- బాధితులను ఆదుకోవడానికి ప్రజలు ముందుకు రావాలని సూచన




## ప్రభాస్, రామ్ చరణ్, నారా భువనేశ్వరిలకు కృతజ్ఞతలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి

- తెలంగాణలో వరద బీభత్సం
- లక్షలాది మందిపై వరద ప్రభావం
- ఉదారంగా స్పందించిన సినీ హీరోలు, ఇతర రంగాల ప్రముఖులు

హైదరాబాద్ : తెలంగాణలో ఇటీవల కురిసిన వర్షాలకు వరద బీభత్సం నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, చిత్ర పరిశ్రమ ఉదారంగా స్పందించింది. అగ్ర హీరోలు భారీ విరాళాలతో ముందుకు వచ్చారు. ప్రభాస్ రూ.1 కోటి, మెగాస్టార్ చిరంజీవి రూ.50 లక్షలు,




## జోగి రమేశ్ కు షాకిచ్చిన ఏపీ హైకోర్టు..ముందస్తు బెయిల్ కు నో




- వైసీపీ నేతల పిటిషన్ ను కొట్టేసిన హైకోర్టు
- చంద్రబాబు ఇంటిమీద దాడి కేసులో మాజీ మంత్రి పిటిషన్
- సుప్రీంకోర్టులో అప్పీల్ కోసం కోర్టుకు విజ్ఞప్తి చేసిన లాయర్
- మంగళగిరి టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో అవినాశ్ పిటిషన్

# చంద్రబాబే కారణం

## వరదలపై జగన్ తాజా అల్టిమేటం..!!

- మరణించిన కుటుంబాలకు రూ 25 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని జగన్ డిమాండ్
- బాధితులను పరామర్శించిన మాజీ సీఎం జగన్
- వరద వస్తే ఎక్కడా రిలీఫ్ క్యాంపులు ఏర్పాటు చేయలేదు
- తమ హయంలో వరదలు వస్తే వాలంటీర్ వ్యవస్థతో సేవలు అందించాము




అమరావతి : విజయవాడ వరదలకు ముఖ్యమంత్రి చంద్రబాబే కారణమని మాజీ సీఎం జగన్ ఆరోపించారు. ముందుగా వర్షాలపై హెచ్చరికలు ఉన్నా సమీక్షలు చేయకుండా..యంత్రాంగాన్ని అప్రమత్తం చేయకుండా ఆయన నిర్లక్ష్యం చేసారని విమర్శించారు.తన ఇంట్లోకి నీరు రావటంతోనే కలెక్టరేట్ లో బస చేసి

## నారా లోకేశ్ కు చంద్రబాబు కీలక ఆదేశాలు




అమరావతి : విజయవాడను ముంచెత్తిన బుడమేరు గండ్లను పూడ్చివేసే కార్యక్రమాలను పర్యవేక్షించాలని మంత్రి నారా లోకేశ్ ను ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు నారా లోకేశ్ రంగంలోకి దిగారు. బుడమేరు కుడివైపు, ఎడమవైపు పడిన గండ్ల గురించి అధికారులను అడిగి వివరాలను లోకేశ్ తెలుసుకున్నారు. గండ్లు పూడ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. లోకేశ్ పర్యవేక్షణలో విజయవాడలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. సీఎం ఆదేశాల మేరకు లోకేశ్ బుడమేరు వద్దకు వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. విజయవాడలో వరద ప్రభావానికి గురైన 36 వార్డుల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు స్వయంగా సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. నిన్న రాత్రి, ఈ ఉదయం ఎగువన కురిసిన వర్షాల వల్ల బుడమేరుకు 10 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం వస్తోంది.

- బుడమేరు గండ్లను పూడ్చే కార్యక్రమాలను పర్యవేక్షించాలని చంద్రబాబు ఆదేశం
- గండ్ల గురించి అధికారులను అడిగి తెలుసుకున్న లోకేశ్
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న లోకేశ్

# విజయవాడను ముంచింది ఆ నీరే

- వరద ప్రాంతాల్లో బోట్లకు ఎవరూ డబ్బులు ఇవ్వవద్దని చంద్రబాబు సూచన
- మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు అందించాలని ఆదేశాలు
- అటు కృష్ణా నది, ఇటు బుడమేరు రెండూ కలిసి విజయవాడను ముంచెత్తాయి




### మృతదేహాలు కనిపిస్తే అధికారులకు చెప్పాలని చంద్రబాబు సూచన

అమరావతి : వరద బాధితులందరికీ న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. నేడు ఉదయానికి వరద పూర్తిగా తగ్గిపోతుందని చెప్పారు.

## ప్రభాస్, అల్లు అర్జున్ ఉదారత.. భారీ విరాళాలు ప్రకటించిన స్టార్స్!




- భారీ వర్షాల కారణంగా రెండు తెలుగు రాష్ట్రాలు అస్తవ్యస్తం
- వరద బాధితులకు టాలీవుడ్‌కి చెందిన ప్రముఖుల ఆపన్నహస్తం
- ఇప్పటికే చిరు, ఎన్‌టీఆర్, మహేశ్ బాబు సహా ఇతర నటీనటుల విరాళాలు
- ఇప్పుడు ప్రభాస్ రూ. 2కోట్లు, బన్నీ రూ.కోటి విరాళం

## ఇప్పుడు అదే విజయవాడకు శాపంగా మారింది

- బుడమేర 90 శాతం ఆక్రమణకు గురైందన్న పవన్ కల్యాణ్
- క్లిష్ట పరిస్థితుల్లో చంద్రబాబు సమర్థవంతంగా పని చేస్తున్నారని కితాబు
- వైసీపీ నేతలు విమర్శలు మాని సహాయక చర్యల్లో పాల్గొనాలని సూచన




అమరావతి : బుడమేరులోని 90 శాతం ఆక్రమణకు గురైందని, ఇదే ఇప్పుడు విజయవాడకు శాపంగా మారిందని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. అమరావతిలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో సీఎం చంద్రబాబు సమర్థవంతంగా పని చేస్తున్నారని కితాబునిచ్చారు. ఈ

శుభోదయం
గురువారం - 05- సెప్టెంబర్ - 2024

## హైడ్రా పేరుతో డబ్బులు వసూలు చేస్తే సమాచారం ఇవ్వండి

మొదటి పేజీ తరువాయి

హైడ్రా అధికారులమని చెప్పి ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని ఏసీబీ (అవినీతి నిరోధక శాఖ) తెలిపింది. చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న ఆక్రమణలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. గత కొన్నిరోజులుగా హైడ్రా కూల్చివేతలు చేపడుతోంది. ఇదే సమయంలో పాత నోటీసులను చూపించి కొంతమంది తాము హైడ్రా అధికారులమని చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. వీటిపై ఏసీబీ స్పందించింది. కొందరు ప్రయివేటు వ్యక్తులు, ప్రభుత్వ అధికారులు హైడ్రా పేరుతో వసూళ్లకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, హైడ్రా అధికారులమని పాత నోటీసులు చూపించి డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు గుర్తించామని ఏసీబీ తెలిపింది. ఇలాంటి ఘటనలపై పలుచోట్ల బాధితులు కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని పేర్కొంది. తమ దృష్టికి తీసుకువచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపింది.

## రాహుల్ గాంధీతో వినేశ్ ఫోగాట్ భేటీ..
## హరియాణా అసెంబ్లీ ఎన్నికల వేళ ఆసక్తికర పరిణామం

**న్యూఢిల్లీ, :** ప్యారిస్ ఒలింపిక్స్ లో అద్భుత ప్రదర్శన చేసినప్పటికీ అధిక బరువు కారణంగా అనర్హతకు గురైన స్టార్ అథ్లెట్, రెజ్లర్ వినేశ్ ఫోగాట్ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇవ్వనున్నారా.. హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయబోతున్నారా.. అంటే అవుననే వినిపిస్తోంది. రెజ్లర్లు వినేశ్ ఫోగాట్, బజరంగ్ పూనియా ఎన్నికల బరిలోకి దిగనున్నారంటూ జోరుగా ప్రచారం జరుగుతోంది. ఇందుకు తగ్గట్లే వారిరువురూ బుధవారం ఉదయం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. రాహుల్ గాంధీతో కలిసి వినేశ్, బజరంగ్ దిగిన ఫొటో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఒలింపిక్స్ క్రీడల్లో పాల్గొని ఢిల్లీకి తిరిగి వచ్చిన వినేశ్ ఫోగాట్ కు ఢిల్లీ ఎయిర్ పోర్టులో కాంగ్రెస్ ఎంపీ దీపేందర్ హుడా స్వాగతం పలికారు. అంతకుముందు కూడా వినేశ్‌ను రాజ్యసభకు పంపాలంటూ కొంతమంది కాంగ్రెస్ నేతలు అభిప్రాయపడ్డారు. దీంతో రెజ్లర్ల రాజకీయ ఎంట్రీపై జరుగుతున్న ప్రచారం నిజమేనని పలువురు చెబుతున్నారు. రెజ్లర్లు ఇద్దరూ కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. వినేశ్ ను పార్టీలో చేర్చుకుని హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో బరిలోకి దింపాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తున్నట్లు సమాచారం. గతేడాది బీజేపీలో చేరి ఎంపీ ఎన్నికల్లో పోటీ చేసిన బబితా ఫోగాట్ ఓటమి పాలైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో బబితను మరోమారు పోటీ చేయించాలని బీజేపీ అధిష్ఠానం భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో బబితకు పోటీగా వినేశ్ ను నిలబెట్టాలని కాంగ్రెస్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. అయితే, రాహుల్ గాంధీతో రెజ్లర్ల భేటీకి సంబంధించిన వివరాలను అటు కాంగ్రెస్ పార్టీ కానీ, ఇటు వినేశ్, బజరంగ్ పూనియా కానీ బయటపెట్టలేదు. మరోవైపు, హరియాణా అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థులను ఎంపిక చేసే విషయంపై కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేస్తోంది. దీనిపై సోమవారం భేటీ అయిన పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ.. 34 మంది అభ్యర్థులను ఎంపిక చేసినట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. ఒకటి, రెండు రోజుల్లో అభ్యర్థుల జాబితాను విడుదల చేయనున్నట్లు పేర్కొన్నాయి. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) తో పొత్తు పెట్టుకునే విషయాన్ని పరిశీలించాలంటూ రాహుల్ గాంధీ పార్టీకి సూచించినట్లు ప్రచారం జరుగుతోంది. పొత్తుపై రెండు పార్టీల మధ్య చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది.

## వరద బాధితులకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు,
# ఎంపీల నెల జీతం విరాళం

**హైదరాబాద్ :** రాష్ట్రంలో వరద బాధితులకు బీఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు విరాళం ప్రకటించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రకటించారు. వరద బాధితులను ఆదుకోవాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారని, అందులో భాగంగా తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు ఒక నెల వేతనాన్ని విరాళంగా ఇవ్వాలని నిర్ణయించామన్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వరదల వల్ల సర్వం కోల్పోయి ఇబ్బందిపడుతున్న ప్రజలకు అండగా నిలవాలని, ఇప్పటికే బీఆర్ఎస్ పక్షాన సహాయక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దీనికి తోడుగా బీఆర్ఎస్ శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, పార్లమెంట్ సభ్యుల ఒక నెల జీతాన్ని వారికి అందించనున్నామన్నారు. ప్రజల కష్టాల్లో తోడుండే బీఆర్ఎస్ పార్టీ.... ఇప్పుడు కూడా విలయం సృష్టించిన విపత్తులో ప్రజలతో ప్రజల పక్షాన నిలబడిందన్నారు. వరద బాధితులను ఆదుకునేందుకు ప్రజలందరూ ముందుకు రావాలని మాజీ మంత్రి విజ్ఞప్తి చేశారు.

## ప్రభాస్, రామ్ చరణ్, నారా భువనేశ్వరిలకు
# కృతజ్ఞతలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

అగ్ర హీరోలు భారీ విరాళాలతో ముందుకు వచ్చారు. ప్రభాస్ రూ.1 కోటి, మెగాస్టార్ చిరంజీవి రూ.50 లక్షలు, రామ్ చరణ్ రూ.50 లక్షలు, అల్లు అర్జున్ రూ.50 లక్షలు విరాళం ప్రకటించారు. ఏపీ సీఎం చంద్రబాబు అర్ధాంగి, హెరిటేజ్ ఫుడ్స్ వైస్ చైర్ పర్సన్ నారా భువనేశ్వరి రూ.1 కోటి విరాళం ప్రకటించారు. ఈ నేపథ్యంలో, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పెద్ద మనసుతో విరాళాలు ప్రకటించిన అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. వరద బాధితులను ఆదుకోవడంలో తెలంగాణ ప్రభుత్వానికి అండగా నిలిచారంటూ కొనియాడారు. కాగా, తెలంగాణ సీఎం సహాయ నిధికి వైజయంతీ మూవీస్ రూ.20 లక్షలు, యువ హీరో సిద్ధు జొన్నలగడ్డ రూ.15 లక్షలు, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ రూ.10 లక్షలు కూడా విరాళాలు అందించారు. వీరందరికీ కూడా సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## జోగి రమేశ్ కు షాకిచ్చిన ఏపీ హైకోర్టు..
# ముందస్తు బెయిల్ కు నో

**అమరావతి :** చంద్రబాబు నివాసంపై గతంలో దాడి చేసిన కేసులో మాజీ మంత్రి జోగి రమేశ్ తో పాటు పలువురు వైసీపీ నేతలకు ఏపీ హైకోర్టు షాకిచ్చింది. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం వారు దరఖాస్తు చేసిన పిటిషన్ ను కొట్టేసింది. దీంతో రెండు వారాల పాటు తమ నేతలపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలంటూ వైసీపీ నేతల తరఫున వాదిస్తున్న లాయర్ కోర్టుకు విజ్ఞప్తి చేశారు. సుప్రీంకోర్టులో అప్పీల్ చేసేందుకు అనుమతించాలని కోరారు. అయితే, దీనిపై విచారణ చేపట్టే అంశాన్ని మధ్యాహ్నం పరిశీలిస్తామంటూ న్యాయమూర్తి పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు నివాసంపై దాడి జరిగింది. దీనిపై చంద్రబాబు ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. తాజాగా ఈ కేసు విచారణకు రాగా.. అరెస్టు నుంచి రక్షణ కోరుతూ మాజీ మంత్రి జోగి రమేశ్, టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో లేళ్ల అప్పిరెడ్డి, తలశిల రఘురాం, నందిగం సురేష్, దేవినేని అవినాశ్ తదితర వైసీపీ నేతలు కోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. మంగళగిరిలోని టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ నేతలకు హైకోర్టు స్వల్ప ఊరట కల్పించింది. నిందితుల విషయంలో తొందరపాటు చర్యలు వద్దంటూ ఇప్పటికే ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు పొడిగించింది.

## ఇప్పుడు అదే విజయవాడకు శాపంగా మారింది

మొదటి పేజీ తరువాయి




ఈ వయస్సులో కూడా జేసీబీలు, ట్రాక్టర్లను ఎక్కి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆయన బాగా పని చేస్తుంటే ప్రశంసించాల్సింది పోయి వైసీపీ నేతలు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ముందు సహాయక చర్యల్లో పాల్గొని, ఆ తర్వాత విమర్శలు చేయాలని వైసీపీ నేతలకు సూచించారు. తాను వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించకపోవడంపై పవన్ కల్యాణ్ వివరణ ఇచ్చారు. తాను ఆ ప్రాంతాలకు వెళ్తే సహాయక చర్యలకు ఇబ్బందులు వస్తాయన్నారు. అధికార యంత్రాంగంపై ఒత్తిడి ఉంటుందని చెప్పడం వల్ల తాను వెళ్లడం లేదన్నారు. తాను పర్యటించకపోవడంపై వైసీపీ నేతలు విమర్శలు చేయడం సరికాదన్నారు. వైసీపీ నేతలు తనతో వస్తానంటే తన కాన్వాయ్‌లోనే తీసుకు వెళ్తానన్నారు. అప్పుడు పరిస్థితి ఎలా ఉంటుందో చూడాలని వ్యాఖ్యానించారు. ఇది ఏ ఒక్కరి సమస్య కాదని, రాష్ట్రానికి చెందిన అంశమన్నారు. కాబట్టి వైసీపీ నేతలు సహాయం చేసిన తర్వాత మాట్లాడాలని హితవు పలికారు. సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నట్లు తెలిపారు. సహాయక చర్యల్లో పంచాయతీరాజ్ శాఖ సిబ్బంది కూడా పాల్గొంటుందన్నారు. 175 బృందాలు విజయవాడ పట్టణ ప్రాంతంలో పని చేస్తున్నట్లు తెలిపారు. వరద ప్రభావం లేని జిల్లాల నుంచి 900 మంది పారిశుద్ధ్య కార్మికులు వచ్చారన్నారు. వరదల కారణంగా ఎక్కువగా ఎన్టీఆర్ జిల్లా దెబ్బతిన్నట్లు చెప్పారు. 26 ఎన్డీఆర్ఎఫ్, 24 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు పని చేస్తున్నాయన్నారు. నేవీ నుంచి 2, ఎయిర్ ఫోర్స్ నుంచి 4 హెలికాప్టర్ల ద్వారా ఆహారాన్ని పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.

# చంద్రబాబే కారణం వరదలపై జగన్ తాజా అల్టిమేటం..!!

మొదటి పేజీ తరువాయి

యంత్రాంగాన్ని అప్రమత్తం చేయకుండా ఆయన నిర్లక్ష్యం చేసారని విమర్శించారు. తన ఇంట్లోకి నీరు రావటంతోనే కలెక్టరేట్ లో బస చేసి ప్రజల కోసం ఉన్నట్లుగా వ్యవహరిస్తున్నారని చెప్పుకొచ్చారు. ప్రజలకు చంద్రబాబు క్షమాపణ చెప్పటంతో పాటుగా మరణించిన కుటుంబాలకు రూ 25 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని జగన్ డిమాండ్ చేసారు.

జగన్ పర్యటన

విజయవాడ రాజరాజేశ్వరి నగర్ లో మాజీ సీఎం జగన్ పర్యటించారు. బాధితులను పరామర్శించారు. వరద అంచనాలో..సహాయక చర్యల్లో ప్రభుత్వం విఫలమైందని జగన్ ఆరోపించారు. చంద్రబాబు తన ఇంటి వద్దకు వరద నీరు రాకుండా అడ్డుకొనేందుకు అర్ధరాత్రి బుడమేరు వరద నీటిని విజయవాడ వైపు మళ్లించారని విమర్శించారు. తన ఇంట్లో నీరు వస్తే వచ్చి కలెక్టరేట్ లో పడుకున్నారని వ్యాఖ్యానించారు. ఇంత వరద వస్తే ఎక్కడా రిలీఫ్ క్యాంపులు ఏర్పాటు చేయలేదన్నారు. తన తప్పులను కప్పి పుచ్చుకోవటానికి అధికారుల పైన నెపం మోపుతున్నారని విమర్శించారు.






చంద్రబాబు వైఫల్యం

గత బుధవారం నుంచి తుఫాను పైన హెచ్చరికలు వస్తే చంద్రబాబు సమీక్షలు ఎందుకు చేయలేదని జగన్ నిలదీసారు. రాష్ట్రంలోని ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో నీటి సామర్థ్యం పైన ఎప్పటికప్పుడు సమాచారం వస్తుందని..వస్తున్న వరద ఆధారంగా ముందస్తు నిర్ణయాలు ఎందుకు లేవని ప్రశ్నించారు.ముందస్తుగానే అధికార యంత్రాగానికి బాధ్యతలు అప్పచెప్పి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు. చంద్రబాబు తన ఒప్పుకొని బాధిత కుటుంబలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. తమ హాయంలో వరదలు వస్తే ఆర్భాటాలకు పోకుండా అధికారులు, సచివాలయ, వాలంటీర్ వ్యవస్థతో సేవలు అందిచామన్నారు.

రూ 25 లక్షలు ఇవ్వాలి

బుడమేరు మీద వెలగేరు రెగ్యులేటరీ మీద లాక్స్ ఎవరి ఆదేశాలతో ఎత్తారో చెప్పాలని జగన్ డిమాండ్ చేసారు. ఆ కారణంగానే విజయవాడకు వరద వచ్చిందనన్నారు. చంద్రబాబు కారణంగానే 32 మంది ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు. గతంలో ప్రచారం కోసం రాజమండ్రిలో పుష్కరాల సమయంలో 29 మందిని బలి గొన్నారని గుర్తుచేసారు. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా వచ్చిన వరదలు కావటంతో ప్రాణాలు కోల్పోయిన ప్రతీ కుటుంబానికి రూ 25 లక్షల పరిహారం...నష్టపోయిన ప్రతీ ఇంటికి రూ 50 వేలు ఇవ్వాలని జగన్ డిమాండ్ చేసారు.

# విజయవాడను ముంచింది ఆ నీరే

**అమరావతి :** వరద బాధితులందరికీ న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. నేడు ఉదయానికి వరద పూర్తిగా తగ్గిపోతుందని చెప్పారు. వైసీపీ నేతలు తప్పులు చేసి తమ పైన ఎదురుదాడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అమరావతి మునిగిపోయిందనే తప్పుడు ప్రచారం సరికాదన్నారు. తమ ఇంటికి నీళ్లు వచ్చాయని విమర్శలు చేస్తున్నారని..అన్ని చోట్ల వచ్చినట్లే తమ ఇంటికి నీళ్లు వచ్చాయి.. వెళ్లాయని చంద్రబాబు చెప్పుకొచ్చారు.

మా ఇంట్లో నీరు వచ్చి వెళ్లింది

విజయవాడలో సహాయక చర్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. 7 లక్షలమందికి సరఫరా చేసినప్పుడు చిన్న చిన్న ఇబ్బందులు వస్తాయన్నారు. ఇలాంటి విపత్తును తన జీవితంలో ఎప్పుడూ చూడలేదని వివరించారు. వరద ప్రాంతాల్లో బోట్లకు ఎవరూ డబ్బులు ఇవ్వవద్దని చంద్రబాబు సూచించారు. తక్కువ ధరకే కూరగాయలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. విపత్తు సమయంలో మానవత్వం చూపించాలని కోరారు. మృతదేహాలు కనిపిస్తే అధికారులకు చెప్పాలని చంద్రబాబు సూచించారు.

విమర్శలు సరికాదు

విజయవాడకు బుడమేరు చాలా సమస్యగా తయారైందని




చంద్రబాబు వ్యాఖ్యానించారు. చిన్న చిన్న వాగులన్నీ కలిసి బుడమేరు పెద్దదిగా మారిందని చెప్పారు. బుడమేరును గత ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. అటు కృష్ణా నది, ఇటు బుడమేరు రెండూ కలిసి విజయవాడను ముంచెత్తాయన్నారు. సహాయచర్యల్లో 32 మంది ఐఏఎస్‌లు పనిచేస్తున్నారన్నారు. 179 సచివాలయాలకు 179 మంది సీనియర్ అధికారులను ఇన్‌ఛార్జులుగా పెట్టామన్నారు. వరద తగ్గుముఖం పడుతున్నందున బురద తొలగింపు చర్యలు ప్రారంభమయ్యాయని చెప్పారు.

### న్యాయం చేస్తాం

వందకు పైగాఫైరింజన్లు వచ్చి సహాయచర్యల్లో పాల్గొన్నాయని చంద్రబాబు వివరించారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు అందించాలని ఆదేశాలిచ్చామని చెప్పారు. సహాయ చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. ప్రజల అభిప్రాయాలు కూడా తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఎక్కడ ఎలాంటి అవసరమొచ్చినా అండగా ఉంటామని భరోసా ఇస్తున్నామన్నారు. బుడమేరు వద్ద గండ్లు పూడిక చర్యలు కొనసాగుతున్నాయని చంద్రబాబు వెల్లడించారు. పూర్తి స్థాయిలో సహాయం అందుతుందని చెప్పలేమని..సాధ్యమైన మేర చేస్తున్నామని స్పష్టం చేసారు.

## ప్రభాస్, అల్లు అర్జున్ ఉదారత..
## భారీ విరాళాలు ప్రకటించిన స్టార్స్!

మొదటి పేజీ తరువాయి

**హైదరాబాద్ :** భారీ వర్షాల కారణంగా అస్తవ్యస్తమైన రెండు తెలుగు రాష్ట్రాల వరద బాధితులకు తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖులు ఆపన్నహస్తం అందిస్తున్నారు. ఇరు రాష్ట్రాల సీఎం రిలీఫ్ ఫండ్‌లకు భారీగా విరాళాలు అందిస్తూ ఉదారతను చాటుతున్నారు. ఇప్పటికే మెగాస్టార్ చిరంజీవి, ఎన్టీఆర్, మహేశ్ బాబు సహా ఇతర నటీనటులు విరాళాలు ప్రకటించారు. తాజాగా నటులు ప్రభాస్, అల్లు అర్జున్ సీఎం సహాయనిధికి విరాళాలు ఇచ్చారు. ప్రభాస్ రూ. 2కోట్లు విరాళంగా అందించనున్నట్లు ఆయన టీమ్ తెలిపింది. ఇరు రాష్ట్రాల సీఎం రిలీఫ్ ఫండ్‌లకు చెరో రూ. కోటి ఇవ్వనున్నట్లు పేర్కొంది. అలాగే బన్నీ కూడా రెండు రాష్ట్రాలకు కలిపి రూ.కోటి విరాళం ప్రకటించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. ఈ కష్ట సమయం తొలిగిపోయి, రెండు రాష్ట్రాల ప్రజలు ఆనందంగా ఉండాలని తాను దేవుణ్ని ప్రార్థిస్తున్నానని బన్నీ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. "ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో భారీ వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని చూసి నేను బాధపడ్డాను. ఈ విపత్కర సమయంలో సహాయ చర్యలకు మద్దతుగా రెండు రాష్ట్రాల సీఎం రిలీఫ్ ఫండ్‌లకు మొత్తం రూ.కోటి విరాళంగా ఇస్తున్నాను. ఈ విపత్తు నుంచి అందరూ సురక్షితంగా బయటపడాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను" అని అల్లు అర్జున్ తన ట్వీట్‌లో రాసుకొచ్చారు.

## నారా లోకేశ్ కు చంద్రబాబు కీలక ఆదేశాలు

మొదటి పేజీ తరువాయి

విజయవాడలో వరద ప్రభావానికి గురైన 36 వార్డుల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు స్వయంగా సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. నిన్న రాత్రి, ఈ ఉదయం ఎగువన కురిసిన వర్షాల వల్ల బుడమేరుకు 10 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం వస్తోంది. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ... బుడమేరు పరివాహక ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ... కొండపల్లి శాంతినగర్ వద్ద ఉన్న చెరువు కట్ట కూడా తెగిందని చెప్పారు. బుడమేరు పరివాహక ప్రాంతంలో ఉన్నవారంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తాను జక్కంపూడి కాలనీ, గొల్లపూడి మార్కెట్ యార్డ్ లో వరద బాధితులకు ఆహారాన్ని పంపిణీ చేసే పనుల్లో నిమగ్నమై ఉన్నానని చెప్పారు. ఎవరికి ఏ అవసరం వచ్చినా తనకు ఫోన్ చేయాలని సూచించారు.

## మరో అల్పపీడనం..! ఏపీ, తెలంగాణకు భారీ నుంచి అతి భారీ వర్ష సూచన..!

తెలుగు రాష్ట్రాలను వరుణుడు వెంటాడుతున్నాడు. ఇప్పటికే భారీ వర్షాలు, వరదలతో ఏపీ, తెలంగాణ అతలాకుతలం అయ్యాయి. జన జీవనం స్తంభించింది. ఇది చాలదన్నట్లు మరోమారు తెలుగు రాష్ట్రాలకు వాన గండం పొంచి ఉంది. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అల్పపీడనం, మాన్సూన్ ట్రఫ్ కారణంగా తెలంగాణ రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారి తెలిపారు. సెప్టెంబర్ 4, 5 తేదీల్లో రెండు రోజుల పాటు హెవీ, వెరీ హెవీ రెయిన్స్ కురుస్తాయని హెచ్చరికలు జారీ చేశారు. 6,7,8 తేదీల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందన్నారు. సెప్టెంబర్ 10వ తేదీ వరకు వర్షాల ప్రభావం ఉంటుందన్నారు. 5 రోజుల వరకు తెలంగాణ వ్యాప్తంగా కుండపోత వానలు పడొచ్చన్నారు. ఉత్తర, ఈశాన్య జిల్లాల్లో కుండపోత వానలు కురుస్తాయన్నారు. "నిన్న రాత్రి రెండు జిల్లాల్లో భారీ వర్షపాతం నమోదైంది. సిద్ధిపేట జిల్లాలో అత్యధికంగా 17 సెంటీమీటర్లు, నిజామాబాద్ జిల్లాలో 13 సెంటీమీటర్లు, ఆసిఫాబాద్, మంచిర్యాల, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో 7 సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది. రేపు బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుంది. ప్రస్తుతం తెలంగాణలోని రామగుండం నుండి కళింగపట్నం వరకు మాన్ సూన్ ట్రఫ్ కొనసాగుతోంది. కోస్తాంధ్ర తీరంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం.. రేపటికల్లా అల్పపీడనంగా మారే అవకాశం ఉంది. దీని కారణంగా రాష్ట్రంలో భారీ, అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది" అని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారి తెలిపారు.

ఎల్లో అలర్ట్

డే-1 : భారీ, అతి భారీ వర్షాల అలర్ట్ - కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం. హైదరాబాద్ లో తేలికపాటి నుంచి మోస్తరు వర్ష సూచన.

మహబూబాబాద్, ఖమ్మం, సూర్యాపేట, భద్రాచలం జిల్లాలకు భారీ వర్ష సూచన. మిగతా చోట్ల మోస్తరు, కొన్ని చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం. %ఋఎ% 2-భారీ, అతి భారీ వర్షాల అలర్ట్. ఉత్తర ఈశాన్య జిల్లాలో భారీ వానలు కురిసే అవకాశం.5 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా కురవనున్న వర్షాలు. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం తెలిపింది. రేపు బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే ఆశకాశం ఉందంది. రానున్న 24 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే చాన్స్ ఉందంది. అల్పపీడనం ప్రభావంతో నేటి నుంచి ఉత్తరాంధ్రలో నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయంది. పల్నాడు, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయంది.

### ఈ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్..

కోస్తా జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు. అల్లూరి, ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలకు ఎల్లో అలెర్ట్. సముద్రం అలజడిగా ఉంది. మత్స్యకారులు మూడు రోజులు వేటకు వెళ్లరాదు" అని విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం తెలిపింది.

# అమరావతి మునిగిందన్న వాళ్లను పూడ్చిపెట్టాలి

## వరద సహాయక చర్యల్లో చంద్రబాబు ఫుల్ బిజీ
## వరదలపై ప్రజలను భయపెట్టేలా వైసీపీ విష ప్రచారం చేస్తోందని ఆగ్రహం
## ఇలాంటి దుర్మార్గులకు రాష్ట్రంలో ఉండే అర్హత లేదని వ్యాఖ్యలు
## ఇలాంటి వాళ్లను సంఘ బహిష్కరణ చేయాలని పిలుపు



ఏపీ సీఎం చంద్రబాబు విజయవాడలో వరద సహాయక చర్యల పర్యవేక్షణలో తలమునకలుగా ఉన్నారు. ఈ క్రమంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, వైసీపీపై ధ్వజమెత్తారు. అమరావతి మునిగిందన్న వాళ్లను పూడ్చిపెట్టాలని అన్నారు. వరదలపై వైసీపీ విష ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే తప్పుడు ప్రచారం చేస్తారా? ఇలాంటి దుర్మార్గులకు రాష్ట్రంలో ఉండే అర్హత ఉందా? అని చంద్రబాబు ప్రశ్నించారు. రాజకీయ నేరస్తులను, తప్పుడు ప్రచారం చేసేవాళ్లను సంఘ బహిష్కరణ చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల కోసం పాటుపడుతుంటే రాక్షసుల్లా అడ్డుకుంటున్నారు... ప్రజలకు సేవ చేస్తూనే మరోవైపు రాక్షసులతో పోరాడుతున్నా... క్షమాపణ చెప్పేవరకు వాళ్లను విడిచిపెట్టబోమని స్పష్టం చేశారు. బుడమేరు గండ్లు ఇంకా పూడ్చాల్సి ఉందని చంద్రబాబు వెల్లడించారు. విజయవాడకు బుడమేరు ఓ సమస్యగా మారిందని అన్నారు. కృష్ణా నది కంటే బుడమేరుతోనే విజయవాడకు తీవ్ర నష్టం అని తెలిపారు. బుడమేరు వాగును ఆక్రమించారని, 2019 నుంచి ఆక్రమణలు జరిగాయని చంద్రబాబు ఆరోపించారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం గాడిదలు కాసిందా? అంటూ మండిపడ్డారు. బుడమేరు ఆక్రమణలపై సర్వే చేస్తామని స్పష్టం చేశారు. పోలవరం కుడి ప్రధాన కాల్వ గట్లను కూడా తవ్వేశారని తెలిపారు. వైసీపీ తప్పులకు అమాయకులు వేదనకు గురయ్యారని, ఓ వ్యక్తి అహంభావానికి ప్రజలు ఇబ్బందులు పడాలా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వరద బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయని అన్నారు. అందరికీ నాణ్యమైన ఆహారం అందజేస్తామని, ముంపు ప్రాంతాల్లో ఆహారంతో పాటు తాగునీరు కూడా అందిస్తున్నామని పేర్కొన్నారు. 8 లక్షల వాటర్ బాటిల్స్ అందించామని చెప్పారు. కొన్ని చోట్ల మున్సిపల్ వాటర్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. అధికారులందరూ సహాయక చర్యల్లో పాల్గొంటున్నారని వివరించారు. వరద బాధితులందరికీ న్యాయం చేస్తామని చంద్రబాబు పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ఇస్తామని ప్రకటించారు. కేంద్ర మంత్రి అమిత్ షాతో ఫోన్ లో మాట్లాడానని, వరద ప్రాంతాల్లో పర్యటించాలని కోరానని వెల్లడించారు. రేపు ఉదయానికి వరద పూర్తిగా తగ్గిపోతుందని భావిస్తున్నామని వెల్లడించారు. కృష్ణా నదికి మరో 40 వేల క్యూసెక్కుల వరద వస్తే విజయవాడకు మరింత ప్రమాదం అని అన్నారు.

## మున్నేరు వరదల్లో సర్టిఫికెట్లు కోల్పోయిన వారికి ప్రత్యేక శిబిరం

ఖమ్మం జిల్లా ప్రతినిధి, (శుభోదయం న్యూస్): సర్టిఫికెట్ల జారీకి ఈ నెల 11న ప్రత్యేక శిబిరాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవలి భారీ వర్షాలు, వరదలతో సామాగ్రితో పాటు, సర్టిఫికెట్లు పోగొట్టుకున్న వారికి ఇట్టి శిబిరాన్ని ఏర్పాటుచేసి సర్టిఫికెట్ల జారీకి చర్యలు చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. విదేశాల్లో అడ్మిషన్లు తదితర అత్యవసర అవసరాల ఉన్నవారు తమ హాట్ లైన్ నెంబర్ తెలియజేస్తే, వారికి ప్రోవిజనల్ సర్టిఫికెట్లు అందజేయబడునని ఆయన అన్నారు. మిగతా వారు తమ సరిఫికెట్లకు ఈనెల 11న చేపట్టే ప్రత్యేక శిబిరానికి హాజరుకావాలని ఆయన తెలిపారు. భారీ వర్షాలు, వరదల వల్ల పాస్ పోర్ట్, విద్యార్హతలు తదితర సర్టిఫికెట్లు పోగొట్టుకున్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## 88 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ రఘురాం రెడ్డి



ఖమ్మం జిల్లా ప్రతినిధి,(శుభోదయం న్యూస్):ప్రయివేటు, కార్పొరేట్ హాస్పిటళ్లలో చికిత్స పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం బుధవారం పంపిణీ చేశారు. ఖమ్మం నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 88 మందికి రూ.23లక్షల మేరకు లబ్ధి చేకూరింది. ఈ స%శీ%దర్భంగా ఎంపీ రఘురా%శీ% రెడ్డి మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యానికి తమ ప్రభుత్వం భరోసాగా నిలుస్తోందని తెలిపారు. అర్హులందరికీ జాప్యం లేకుండా.. సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ జిల్లా నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య, కొప్పుల చంద్రశేఖర్, మైనారిటీ నాయకులు ఇమామ్ భాయ్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రెస్ క్లబ్ బృందం



రేగొండ, (శుభోదయం న్యూస్) : రేగొండ మండలం పోచంపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మృతుని కుటుంబాన్ని బుధవారం మండలానికి చెందిన ప్రెస్ క్లబ్ బృందం పరామర్శించారు. మండలంలోని పోచంపల్లి గ్రామానికి చెందిన సిపిఐ మండల కార్యదర్శి పెంట రవి తండ్రి కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా మండల ప్రెస్ క్లబ్ కోశాధికారి రహీం పాషా, ఉపాధ్యక్షులు బండి కమలాకర్, సంయుక్త కార్యదర్శి అంబాల రవీందర్, సీనియర్ రిపోర్టర్ కటకం రాజులు కొమురయ్య కుటుంబాన్ని పరామర్శించారు. కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చే ధైర్యంగా ఉండాలని చెప్పారు. వారి వెంట రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి అన్నారపు రాజేందర్ తదితరులు ఉన్నారు.

## అద్వానంగా మారిన జంగంపేట్ నుండి అన్నారం వెళ్లే రోడ్డు





పటాన్చెరు, (శుభోదయం న్యూస్): గుమ్మడిదల మండలంలోని జిన్నారం నుండి జగంపేట వరకు జంగంపేట్, నుండి అన్నారం నేషనల్ హైవేకు జనాలు రోజు కూలి పనులకోసం జంగం పేట్ నుండి అన్నారం వెళ్లే దారి చుట్టూ పక్కల వున్నా ఇటుక బట్టీలకు నల్లమట్టి తీసురావడానికి పెద్ద పెద్ద వాహనలో మట్టిని తీసుకొని రావడం ట్రాక్టర్లు తిరగడం వల్ల దానికి తోడు రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి,జంగంపేట్ నుండి అన్నారం రోడ్డు అధ్వానంగా మారి గుంతలు గుంతలు పడి అన్నారం నేషనల్ హైవే రోడ్డు కీ వెళ్ళడానికి, కూలి పనులకు వెళ్ళడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు,అధికారులు వెంటనే స్పందించి,గుంతలుగుంతలు గా ఉన్న రోడు ను మరమ్మత్తులు చేయాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## దూరవిద్యను సద్వినియోగం చేసుకోవాలి

### రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్




రామగుండం: సెప్టెంబర్04, (శుభోదయం న్యూస్) మధ్యలో చదువు మానేసిన వారు దూరవిద్యను సద్వినియోగం చేసుకోవాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సూచించారు. కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య డిగ్రీ పీజీ కోసం దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్. రామచంద్ర%శీ% కోరిక మేరకు బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చదువుకోవాలని యువతదూరవిద్య అడ్మిషన్ పొంది డిగ్రీ పట్టా పొందొచ్చని తెలిపారు. రామగుండంలో బీ పవర్ హౌస్ పునః ప్రారంభం కాబోతోందని, ఇక్కడి నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలిపారు. స్థానిక యువత ఉద్యోగులు దూరవిద్య ద్వారా అర్హతలు సాధించుకొని విద్యను అందుకోవాలని ఆయన కోరారు. అనంతరం డిగ్రీ కాలేజీ బృందం రామగుండానికి 800 మెగా యూనిట్ల సాధించినందుకు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల అధ్యాపకులు, అసిస్టెంట్ ప్రొఫెసర్ అధికారి తిరుపతి నాయక్, దూరవిద్య అధ్యయన కేంద్రం కౌన్సిలర్ కాంపల్లి సతీష్, సుద్దాల శీను, పోయిల సాగర్, రామకృష్ణ, జెట్టి రాము, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి సహాయ కార్మిక శాఖ అధికారి కార్యాలయంకు ఆర్.టి.ఐ యాక్ట్ సెక్షన్ 4(1)(బి) దరఖాస్తు

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్) : సమాచారా హక్కు చట్టం 2005 ప్రతి ప్రభుత్వ యంత్రాంగం 17 అంశాల స్వచ్ఛంద సమాచారం ప్రజలకు అందుబాటులో ఉంచాలి. పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ లోని రెండవ అంతస్తులోని గది నెంబర్ 328 లో గల సహాయ కార్మిక శాఖ అధికారి కార్యాలయానికి సంబంధించి స్వచ్ఛందంగా వెల్లడించే కార్మిక శాఖ సమాచారం కై ఆర్టిఐ యాక్ట్ సెక్షన్ 4(1)(బి)ప్రకారం 17 అంశాల సమాచారం గురించి జిల్లాకు చెందిన స.హ.చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ తేదీ : 31 ఆగస్టు 2024 న దరఖాస్తు చేశానని ఒక ప్రకటనలో తెలిపారు.

## జాతీయస్థాయి కుంగ్ ఫు కరాటే పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (శుభోదయం న్యూస్) : గత నెల ఆగస్టు-25న కరీంనగర్ లోని రెవెన్యూ గార్డెన్ లో బ్రూస్ లీ మార్షల్ ఆర్ట్స్ కుంగ్ ఫు అకాడమీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో పెద్దపెల్లి జిల్లాకు చెందిన తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల చెందిన (13) మంది విద్యార్థినిలు మరియు క్రీ సెంట్ హై స్కూల్ కు చెందిన 3గురు బాలురను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందించారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచడానికి దోహదపడ్డ మంకీ ఫిస్ట్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ జి సతీష్, ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, ఫిజికల్ డైరెక్టర్ శిరీష, క్రీసెట్ స్కూల్ ప్రిన్సిపాల్ కే మధు పి ఈ టి మోహన్, పాల్గొన్నారు.

## ఫిసియోతెరపిస్ట్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలి

పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్) : పెద్దపల్లి జిల్లాలో గల భవితా కేంద్రాలలో ఖాళీగా ఉన్న ఫిసియోథెరపిస్ట్ పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని పెద్దపల్లి జిల్లా విద్యాశాఖాధికారి శ్రీమతి డి మాధవి ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఫిసియోథెరపి డిగ్రీ (బీపీటీ) / ఎం పీటీ విద్యార్హత ఉన్న స్థానికులు అర్హులవుతారని తెలిపారు. క్యాంపు ఒక్కయింటికి రూ. వెయ్యి చొప్పున నిర్వహించే విధంగా అవర్స్ బేస్ గా పని చేయాల్సి ఉంటుందన్నారు. ఈ నెల 5,6,7 తేదీలలో పూర్తి చేసిన దరఖాస్తులను సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం లో గల రూమ్ నెంబర్ 320 లోని జిల్లా విద్యాశాఖాధికారి, సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి కార్యాలయంలో సమర్పించాలని కోరారు. మరిన్ని వివరాలకు జిల్లా సహిత సమన్వయకర్త గారిని 9246462324 నెంబర్ మీద సంప్రదించాలని కోరారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల్లో వాటా చెల్లించాలి

### తక్షణమే వేతనాలను పెంచాలి

### ఏఐటీయుసీ రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య



రామగుండం: సెప్టెంబర్04, (శుభోదయం న్యూస్)సింగరేణికి ఈ సంవత్సరం అనగా 2023- 24 ఆర్థిక సంవత్సరానికి గాను వచ్చిన లాభాల్లో నుండి పర్మినెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్ట్ కార్మికులందరికీ లాభాల్లో వాటా చెల్లించాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్-%ూ×ుఖజ% కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కృష్టాపర్ డిమాండ్ చేశారు. బుధవారం నాడు కొత్తగూడెం కార్పొరేటు పరిధిలోని ఇల్లందు బంగ్లాస్ వద్ద కాంట్రాక్ట్ కార్మికుల గేట్ మీటింగ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ సింగరేణిలో వేల కోట్ల రూపాయలు లాభాలు రావడానికి కాంట్రాక్టు కార్మికుల శ్రమ ఉన్నదని వారి శ్రమకు గుర్తింపు నివ్వాలని,పర్మనెంట్ కార్మికులకు చెల్లిస్తున్నట్లుగా ఈసారి కాంట్రాక్ట్ కార్మికులకు కూడా వాటా చెల్లించాలని డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాల నుండి వేతనాలు పెంచకుండా గత ప్రభుత్వం,యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించాయని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలు చెల్లించడానికి చర్యలు తీసుకోవడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని దీనివల్ల కాంట్రాక్ట్ కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారని, ఆవేదనకు గురవుతున్నారని తెలిపారు. గత నెల 31వ తేదీన ముఖ్యమంత్రి గారి సమక్షంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు గారి సారథ్యంలో ప్రజాసంఘాలతో జరిగిన చర్చల సందర్భంగా కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన ప్రభుత్వం తక్షణమే వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమస్యల పరిష్కారానికి ఎఐటియుసి ఆధ్వర్యంలో జరిగే పోరాటాలకు కాంట్రాక్ట్ కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, విష్ణు, చంద్రశేఖర్, అన్వర్, రమేష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ లను విడుదల చేయాలి




గోదావరిఖని టౌన్: (శుభోదయం న్యూస్) : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ గోదావరిఖని నగరశాఖ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఏబీవీపీ గోదావరిఖని నగర ఇంచార్జ్ పిడుగు సిద్ధార్థ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు గడుస్తున్న కనీసం విద్యారంగాని పై చిత్తశుద్ధి లేదని విద్యారంగానికి మంత్రిని కేటాయించుకోలేని దుస్థితికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దిగజారిపోయింది. గత పాలనలో పదేళ్లు విద్యార్థులు నిరుద్యోగులు అనేక ఇబ్బందులకు గురవుతే ఇప్పుడు వచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం విద్యార్థులను పట్టించుకోవడం దేవుడెరుగు కానీ విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించింది ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 8500 కోట్లు ఫీజు రీయంబర్స్మెంట్ స్కాలర్షిప్లు పెండింగ్లో ఉన్నాయని వీటిని వెంటనే విడుదల చేయాలని స్కాలర్షిప్ రాని కారణంగా విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లాలంటే సర్టిఫికెట్ విషయంలో ప్రైవేట్, ప్రభుత్వం కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు అనేక రకాల ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్ ఇస్తామని కళాశాల యాజమాన్యాలు విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం మొద్దునిధుల వీడి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను ఫీజు రేంబర్స్మెంట్లను విడుదల చేయాలి లేని పక్షంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో అనేక రకాల ఉద్యమాలకు శ్రీకారం చుడతామని ఈ సందర్భంగా. ఏబీవీపీ నగర ఇన్చార్జి పిడుగు సిద్ధార్థ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అభి, శివ , తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకున్ని పూజిద్దాం -పర్యా వరణాన్ని కాపాడుదాం



యాడికి (శుభోదయం న్యూస్) : మట్టి వినాయక విగ్రహాల వాడకంపై స్టార్ పారడైజ్ హై స్కూల్ విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల మేనేజ్ మెంట్ నాగేంద్ర మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో, కృత్రిమ రసాయనాలతో చేసిన విగ్రహాలను వాడడం వలన భూ కాలుష్యం,నీటి కాలుష్యం పెరిగి పోతాయని తెలిపారు. కాలుష్య ప్రభావం ప్రాణులపై పడే అవకాశం ఉందని తెలిపారు. కాలుష్యం పెరిగిపోతే మనుషుల మనుగడ ప్రశ్నార్థకమవుతుందని ఆయన తెలిపారు. మట్టితో తయారు చేసిన విగ్రహాలు, సహజ రంగులతో చేసిన విగ్రహాలను వాడడం వలన పర్యావరణానికి ఎటువంటి ఇబ్బంది ఉండదని ఆయన తెలిపారు. ఈ వినాయక చవితికి మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన తెలిపారు. అవగాహన ర్యాలీలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## యాడికిలో జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు




యాడికి సెప్టెంబర్ 4 (శుభోదయం న్యూస్) మండలంలోని వేముల పాడు వద్ద ఉన్న కస్తూరిబా బాలికల రెసిడెన్షియల్ విద్యాలయం లో బుధవారం తాడిపత్రి డివిజన్ జిపియంవోవో మధుసూదనరాజు 39వజాతీయ నేత్రదాన పక్షోత్సవాల లో భాగంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా సివిల్ సర్జన్ డాక్టర్ సైదన్న



ఆదేశాల మేరకు నేత్రదాన అవగాహనా కార్య క్రమాన్ని నిర్వహించారు. అనంతరం 238 మంది విద్యార్థినులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. 36 మంది విద్యార్థులకు కంటి అద్దాలు అవసరం ఉన్నట్లు గుర్తించారు. వారికి త్వరలో ఉచితంగా కంటి అద్దాలు అంద చేస్తామన్నారు. అవసరం మైన విద్యార్థులందరికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీమతి కే.నిర్మల, పి .మహేశ్వరి, జె.సంధ్య, , ఏ యన్ యం కే.లక్ష్మీ నారాయణమ్మ, తదితర ఉపాధ్యాయినీలు,సిబ్బంది పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో తల్లి బిడ్డ సురక్షితం -సిడిపిఓ



ట్రగుంట (శుభోదయం న్యూస్) : బోగోలుమండలంలోని మంగమూరు, చెన్నారాయుని పాలెం, కోవురుపల్లిఅంబేద్కర్ నగర్, గ్రామాలలో కావలిఐసిడిఎస్ ప్రాజెక్టుఅధికారులఆధ్వర్యంలో బుధవారం పోషకాహార మాసోత్సవకార్యక్రమాలు నిర్వహించడంజరిగింది. చెన్నారాయునిపాలెంలో కావలి



ప్రాజెక్టుఅధికారి సౌజన్య, సూపర్వైజర్ సుభాషిని, మంగమూరులో సెక్టారులో సూపర్వైజర్ కోటేశ్వరి, అంబేద్కర్ నగర్ లో సుప్రజ, ఆధ్వర్యంలో ఆయాఅంగనవాడిల పరిధిలోని గర్భవతులకుసీమంతాలు అన్నప్రాసనలు నిర్వహించారు. అనంతరంవారు మాట్లాడుతూ తల్లి బిడ్డ సురక్షితంగాఉండాలంటే గర్భవతిగా ఉన్నప్పటినుండే బలమైనపౌష్టికాహారం తీసుకోవాలని క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడంతోపాటు, తక్కువఖర్చుతో ఎక్కువపోషకాలు లభించే పరిసరాలలోని ఆకుకూరలు, చిరుధాన్యాలు తీసుకోవాలన్నారు. దానివలన రక్తంలోహిమోగ్లోబిన్ శాతంపెరిగి రక్తహీనతను అరికట్టవచ్చన్నారు. పైకార్యక్రమంలో ఆయాఅంగన్వాడి కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, గర్భవతులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.


## అధికారులు తప్పుచేసి గిరిజన ఉద్యోగిని బలిచేయడం తగదు

### యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య




కావలి, (శుభోదయం న్యూస్):కావలి తాహసీల్దార్ కార్యాలయంలో ఆఫీసు సబార్డినేట్ గా పని చేస్తున్న గిరిజన ఉద్యోగి చలంచర్ల సాయిబాబా పదవీ విరమణ విషయంలో అధికారులు తప్పులు చేశారని, దీనిని నుంచి తప్పించుకునేందుకు సాయిబాబాను బలి చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఈ సంఘటన పై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయకపోతే ఈ నెల 9 వ తేది నుంచి కావలి ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాలు చేపడతామని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని జర్నలిస్టు క్లబ్ నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సాయిబాబాతో కలిసి కెసి పెంచలయ్య మాట్లాడారు. ఉద్యోగికి సంబంధించినసర్వీస్ రిజిస్టర్ ఎస్టాబ్లిష్మంట్ క్లర్క్ ఆధీనంలో ఉంటుందని, అలాంటప్పుడు ఇతరులు దిద్దేందుకు అవకాశం ఎలా ఉంటుందని ప్రశ్నించారు. అలానే డ్రాయింగ్ ఆఫీసర్ జీతాల బిల్లు ఎలా పెట్టాడని, వీరిపై చర్యలు తీసుకోకుండా గిరిజన ఉద్యోగిపైనే కేసు పెట్టడం ఏమిటని నిలదీశారు. దీని వెనుక లక్షలు చేతులు మారినట్లు తెలుస్తుందని ఆరోపించారు. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి భాద్యులందరిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియడల కావలి %=ణూ% కార్యాలయం ముట్టడించేందుకు కూడా వెనుకాడబోమని తెలిపారు. ఈ విషయం పై గత కొద్ది రోజుల క్రితం ఆర్డీవో ను యానాదుల సంక్షేమ సంఘం ద్వారా ప్రశ్నిస్తే అసలు మా కార్యాలయం కు కూడా రావద్దు అని అన్నారని రావద్దు అళటానికి ఈయన ఎవరు అని ప్రశ్నించారు. అలానే సాయిబాబా కు సంబంధించిన ఇంక్రిమెంట్ లు ,ఆయనకు రావాల్సిన అన్ని వెంటనే అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా భార్య మాజీ మున్సిపల్ చైర్మన్ చలంచర్ల దేవసేన, యానాదుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మానికల మురళీ, ప్రధాన కార్యదర్శి మాకాని రవీంద్రబాబు, మహిళా అధ్యక్షురాలు చెంబేటి ఉష, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శులు తిరివీధి సతీష్ చంద్ర, చలంచర్ల కలుగోలమ్మ, కత్తి ఆదిశేషయ్య పాల్గొన్నారు.

## నిత్యావసర ధరలు తగ్గించి ప్రజా పంపిణి వ్యవస్థ పటిష్టపరచాలి.




కావలి : (శుభోదయం న్యూస్ ): నిత్యావసరవస్తువులధరలు పెట్రోల్ డిజిల్ వంటగ్యాస్ ధరలు తగ్గించాలని, కేంద్రప్రభుత్వంప్రజా వ్యతిరేకవిధానాలకు వ్యతిరేఖంగా సిపిఐ జాతీయసమితి పిలుపుమేరకు కావలిబ్రిడ్జిసెంటర్ ల్లో కావలిసిపిఐపార్టీ ఆధ్వర్యంలో బుధవారందర్నానిర్వహించడం జరిగింది. దర్నాలోసిపిఐ జిల్లా కార్యదర్శి దామాఅంకయ్య మాట్లాడుతూ ..నిత్యం నిత్యావసరవస్తువులుధరలు చుక్కలనంటుతున్నాయని, నిత్యావసర వస్తువులతోపాటు క్షురగాయలధరలు, క్షుద అకాశాన్నితాకుతున్నాయని పేద, సామాన్య, మద్యతరగతిప్రజలు ఏంకోనేట్టు ఏం తినేట్టు లేదని పెట్రోల్ డిజిల్ వంటగ్యాస్ ధరలను కేంద్రంలోని మ్హెడిప్రభుత్వం ఇబ్బడిముబ్బడిగా పెంచిందని, పేదలఅదాయంపెరగకుండా ధరలు విపరీతంగాపెరగడంతో ప్రజా జీవనంఅస్తవ్యస్థంగా మారిందన్నారు. అదికధరల తగ్గింపుహామిలు ఎన్నికల ప్రచారానికేపరిమితమయ్యాయని, ప్రజాపంపినివ్యవస్థద్వారా 14 రకాల నిత్యావసరవస్తువులను ఇవ్వాల్సినప్రభుత్వాలు నాసిరకం బియ్యం పంపిణితో సరిపెట్టేస్తున్నారన్నారు. కేంద్రంలో అదికారంలోఉన్న మ్హెదీసర్కార్ కార్పొరేట్ పెట్టుబడిదారుల అడుగులకు మడుగులొత్తుత్తు పాలనసాగిస్తోందేతప్ప ప్రజాజీవన ప్రమాణాల పెరుగుదలకు ఏ మాత్రం ప్రయత్నించటంలేదని కొత్త రేషన్ కార్డులమంజురుకు జనాభా లెక్కలతో ముడిపెడుత్తు రేషన్ కార్డులుకుదించే య్హెచనలో ప్రభుత్వాలున్నాయని పేదరిక నిర్మూలనతోపాటు ప్రజలకు పౌష్టికాహారం అందించే బాధ్యత నుండి ప్రభుత్వాలు తప్పుకునేందుకు చ్హుస్తున్నాయన్నారు. ధరల స్థిరీకరణనిధి రైతులపంటలకు గిట్టుబాటుధర వంటిహామిలు ఏ ఒక్కటీ నేరవేర్చకుండా జన జీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్నన్నారన్నారు. పై కార్యక్రమనికి సిపిఐ సినీయర్ నాయకులు బలిజేపల్లి వేంకటేశ్వర్లు, దమ్ముదర్గాబాబు, పి బోసు, కె నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ మౌళిక వసతుల ప్రక్షాలనకు పూనుకున్న
# పంచాయితీ కార్యాదర్శి రాజశేఖరరెడ్డి




వై పాలెం, (శుభోదయం న్యూస్): గత 5 ఎళ్ళుగా జగన్ ప్రభుత్వంలో నిధుల లేమి తో కూనరిల్లిన పంచాయితీలు చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాడంతో మళ్ళీ ఊపిరిలు పిల్చుకోడానికి పంచాయితీలు సిద్దమౌతా ఉన్నయి. అందులో భాగంగా ఇటివల కురిసిన వర్షాలకు యర్రగొండపాలెం పట్టణంలో ఎక్కడి నీళు




ళ్ళ అక్కడ నిలచి పోవాడంతో ప్రజలు నానా అవస్దలకు గురి అవుతా ఉన్నారు ,దాంతో పాటు దోమల బెడద విపరీతం కావాడంతో ప్రజలు అనారోగ్యం పాలు చెందుతున్నారు దీంతో పంచాయితీ పరిధిలో ప్రతివార్డు ఫాగింగ్ చెస్తు పంచాయితీ సిబ్బంది దోమలపై దండయాత్రకు దిగారు. ఒకవైపు పట్టణంలోని డ్రైనేజీలలో పూడిక తీత నిర్వహిస్తూ మరోవైపు ఫాగింగ్ తో యుద్ద ప్రతిపాదికన పట్టణంలో పారిశుధ్య నిర్వహణకు పూనుకున్నారు , ప్రధానంగా ఇటివల కురిసిన వర్షాలకు ప్రభుత్వ ఆసుపత్రి ముందుభాగంలోని డ్రైనేజీ పొంగి ఆమురికి నిరంత ఆసుపత్రి ప్రాంగణంలోకి చెరుతుండటంతో అక్కడంత దుర్వాసన వస్తుండటంతో పరిసరాలు భాగుకోసం డ్రైనేజ్ పూడిక తీత మొదలుపెట్టారు. ఈవిషయం పై పంచాయితీ కార్యాదర్శి ఈదుల రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ 10 రోజుల పాటు మురికి తో నిండుకున్న డ్రైనేజీలను శుభ్రపరుస్తూ ఆపరిసరాలలో ఫాగింగ్ చెస్తూ దోమల నిర్మూలనకు నడుకట్టి పనిచేస్తమని తెలిపారు.

# చలో ఒంగోలు 'కరపత్రాలు' విడుదల!




టంగుటూరు, (శుభోదయం న్యూస్): ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పును పునఃపరిశీలించి తగు న్యాయం చేయాలని కోరుతూ ఈనెల 22వ తేదీ ఆదివారం 'హలో మాల-చలో ఒంగోలు' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం స్థానిక మాల ఉద్యోగుల సంఘం కార్యాలయంలో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఈనెల 22వ తేదీ ఆదివారం ఒంగోలు నెల్లూరు బస్టాండ్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆడిటోరియంలో జరుగు సభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఈ సభ నిర్వాహకులు మాల యువసేన వ్యవస్థాపకులు మరియు దళిత సంఘాల ఐక్యవేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంగళరావు, మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షులు టి అశోక్, బోధితత్వ దమ్మ రాష్ట్ర ప్రచారకులు పుల్లయ్య, అంబేద్కర్ యూత్ నాయకులు కే రాజు, టి క్రాంతి తదితరులు ఈ కరపత్రం విడుదల చేసిన వారిలో ఉన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు
# బౌద్ధ సాంప్రదాయాలతో ధమ్మా పూజ



టంగుటూరు, (శుభోదయం న్యూస్): కామేపల్లి గ్రామంలోని అంబేద్కర్ నగర్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట లో భాగంగా బౌద్ధ సాంప్రదాయల ప్రకారం బుధవారం దమ్మ పూజ (భూమి పూజ) జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బౌద్ధ ప్రచారకులు పుల్లయ్య బోధి మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం ప్రతిష్టించడం విజ్ఞానానికి ప్రతీక అన్నారు. అదేవిధంగా దళిత ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు టి అశోక్ బాబు మాట్లాడుతూ బౌద్ధం ద్వారా దమ్మ పూజ చేయడం బుద్ధుని మార్గాన్ని అనుసరించిన, అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడమేమన్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహకులు ఆదినారాయణ, గాండ్ల హరి ప్రసాద్ బోధి, చప్పిడి వెంగళరావు, మధిర శేషయ్య, బద్దకోటి, క్రాంతి మరియు అంబేద్కర్ నగర్ యువకులు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

# పోలీస్ వారి విజ్ఞప్తి...



ఎల్లారెడ్డి, (శుభోదయం న్యూస్ ): మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా, ఎల్లరెడ్డి పోలీస్ వారి ఆద్వర్యంలో ఎల్లారెడ్డి కేంద్రంలోని ముత్యపు రాఘవులు ఫంక్షన్ హాల్ లో గురువారం 5వ తారీఖు నాడు ఉదయం 10 గంటలకు, మండల గణేష్ మండపాల నిర్వాహకులకు, మీటింగ్ కలదు. కావున ఇట్టి మీటింగ్ కు గణేశ్ మండపాల నిర్వహకులు అందరూ తప్పని సరిగా హాజరు కాగలరు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక
## కార్యదర్శి మల్లెల రాజేష్ నాయుడు పుట్టినరోజు వేడుకలు



చిలకలూరిపేట, (శుభోదయం న్యూస్): తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఎం ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మల్లెల రాజేష్ నాయుడు పుట్టినరోజు వేడుకలు బుధవారం చిలకలూరిపేటలో ఘనంగా జరిగాయి. చిలకలూరిపేట పట్టణంలోని ఎన్నార్టీ సెంటర్లో ఉన్న శ్రీ శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. 72 మంది స్వచ్ఛందంగా ఈ శిబిరంలో పాల్గొని రక్త దానం చేశారు. ముందుగా ఏటీం ఎం ఆర్ ఎన్ టీడీపీ ఆధ్వర్యంలో రాజేష్ నాయుడుకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఏర్పాటుచేసిన కేకును పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, మల్లెల రాజేష్ నాయుడు అభిమానులు, కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులు చిలకలూరిపేట ఏరియా ప్రభుత్వ వైద్యశాలలో 80 మంది



రోగులకు బ్రెడ్లు పండ్లు పంపిణీ చేశారు. పట్టణంలోని బాపూజీ వృద్ధాశ్రమం, సాయి ప్రశాంతి వృద్ధాశ్రమాలలో అన్నదాన కార్యక్రమాలు జరిగాయి నరసరావుపేట రోడ్డులో కొండ్రుపాడు వద్ద రోడ్డు పక్కన నివసిస్తున్న ఎస్టీ (యానాది) వాసులు 250 మందికి అన్నదానం చేశారు. మంగళవారం అర్ధరాత్రి కోట నాగపూర్ణ చంద్రరావు ఆధ్వర్యంలో కేక్ కటింగ్, దుప్పట్ల పంపిణీ జరిగింది. రక్త దాన శిబిరం వద్ద ఇంటూరి మణికంఠ ఆధ్వర్యంలో 300 మందికి బోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. కార్యక్రమాల్లో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పదో వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, 15 వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, మల్లెల కోటేశ్వరరావు, కౌన్సిలర్లు షేక్ జమీలా, చెమిటిగంటి పార్వతీదేవి, షేక్ నసీమబేగం, నాగురా, బిట్రా రాజేంద్ర, గాలి బుచ్చయ్య, ఎం.వి రత్నారెడ్డి, గుంజి వీరాంజనేయులు, తోట బ్రహ్మస్వాములు, యాదాల సుజాత, తిమ్మిశెట్టి కోటేశ్వరరావు, బొంతా రమణయ్య, బొంతా తిరుపతయ్య, నిశ్శంకర పిచేశ్వరరావు, గుంజి బాజీ, ఉప్పు గోపి, తోట సురేష్, మిరియాల సురేష్, అల్లం ఆంజనేయులు, కటకంశెట్టి వీరబ్రహ్మం, కటకంశెట్టి శ్రీనివాసరావు, రామిశెట్టి తాండవేశ్వరరావు, సయ్యద్ ఇక్బాల్, గౌస్, నాగూర్, షేక్ వలి, వడ్లాన అలెగ్జాండర్, చోటు సుభాని, తోట కోటి, శ్రీనివాసరావు, మాడ కోటేశ్వరరావు, అల్లం సాంబశివరావు, ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రత్తిపాటి కోటి , చిలకలూరిపేట పట్టణంతోపాటు నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లెల రాజేష్ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీనివాస చారి కి దృవపత్రం అందించిన ఎస్సై బొజ్జ మహేష్




ఎల్లారెడ్డి, (శుభోదయం న్యూస్ ): పట్టణంలోని పోలీస్ స్టేషన్ కార్యాలయంలో బుధవారం ఎస్ఐ బొజ్జ మహేష్ ఎల్లారెడ్డి నియోజకవర్గం నుండి కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్ గా ఎన్నుకోబడిన బ్రదర్.శ్రీనివావాసా చారికి ధ్రువపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛందంగా



సమాజ సేవ చేయడంకోసం ముందుకు రావడం అభినందనీయమన్నారు. తెలంగాణ హైకోర్టు లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన మీరు మీ గ్రామాల్లో కానీ, మీ పట్టణాల్లో కానీ జరిగే కుటుంబ కలహాలే కానీ, భూమి తగాదాలే కానీ,వాటికి మీరు మధ్యవర్తిత్వం వహించి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఎల్లారెడ్డి నియోజకవర్గం నుండి ప్రతాప్ రెడ్డి,సంగప్ప, ప్రభాకర్ కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్లుగా ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమంలో ఏద మినిస్ట్రీస్ వ్యవస్థాపకులైన చారి ఎస్ఐ గారిని శాలువాతో సత్కరించడం జరిగింది.

# పశువులకి ఉచిత మందులు దాణా పంపిణీ



బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్) : బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం కొల్లూరులో వరద ముంపు గ్రామాల పశువులకి ఉచిత మందులు దాణా పంపిణీ



కార్యక్రమాన్ని జెండాఊపి ప్రారంభించిన లోక్ సభ ప్యానెల్ స్పీకర్ మరియు బాపట్ల లోక్ సభ సభ్యులు శ్రీ.తెన్నేటి కృష్ణ ప్రసాద్ వేమూరు శాసనసభ్యులు నక్క ఆనంద్ బాబూ జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఈ కార్యక్రమములో జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా సమన్వయ కర్త శ్రీ గాదె వెంకటేశ్వరరావు అధికారులుకూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిత్యవసర వస్తువులు పంపిణీ చేసిన బాపట్ల ఎమ్మెల్యే వేగేశ్న నరేంద్ర వర్మ రాజు



బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్): బాపట్ల జిల్లా ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు విజయవాడ 64వ డివిజన్ కండ్రిక లో బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు పర్యటించారు అధికారులతో వరద ముంపు కాలనీల్లో పరిస్థితి పరిశీలించారు



సమీప పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని కోరారు కాలనీలలో ఇళ్ళ వద్దకు వెళ్లి స్వయంగా ఆహార పొట్లాలు, పాలు, వాటర్ బాటిళ్లు పంపిణీ చేసి వరద బాధితులను చంద్రబాబు ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారుకాలనీల చివర్లో ఉన్న ఇళ్లకు ఆహారం అందుతుందా లేదా అని స్వయంగా ఇళ్ల వద్దకు వెళ్లి బాధితుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# వరద బాధితుల కోసం నెల వేతనం విరాళం దాతృత్వం చాటుకున్న : ఎంపీ వద్దిరాజు రవిచంద్ర




(శుభోదయం న్యూస్):బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర తన దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు.ఎంపీ రవిచంద్ర సోమ, మంగళవారాలు రెండు రోజులు ఖమ్మం మున్నేరు వరద బాధితులకు కొండంత అండగా నిలిచిన విషయం తెలిసిందే..వరద ముంపునకు గురై తీవ్రంగా నష్టపోయిన, పుట్టెడు దుఃఖంతో ఉన్న వారిని ఆదుకునేందుకు బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆదేశానుసారం తన ఒక నెల జీతాన్ని విరాళంగా ఇస్తున్నట్లు ఎంపీ వద్దిరాజు తెలిపారు.

# ఓరియంటేషన్ కార్యక్రమం

హైదరాబాద్, (శుభోదయం న్యూస్): ఇటీవల ఇంజనీరింగ్ మొదటి సంవత్సరంలో సిబిఐటి కళాశాలో ప్రవేశం పొందిన ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం ఈ రోజు కళాశాలో క్రికెట్ మైదానంలో ఓరియెంటేషన్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిధిగా ఇన్స్ పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఐజిపి), ఉత్తర తెలంగాణ జోన్, తెలంగాణ శ్రీ ఎస్ చంద్రశేఖర్ రెడ్డి ఐపిఎస్ మరియు గౌరవ అతిధి గా వైస్ ప్రెసిడెంట్ మరియు ఎంటర్ప్రైజ్ క్లౌడ్ యాప్స్ గ్లోబల్ హెడ్-ఎల్ టిఐ మైండ్ ట్రీ శ్రీ అమర్నాథ్ జులూరి విచ్చేసారు. ఈ సందర్భంగా శ్రీ ఎస్ చంద్రశేఖర్ రెడ్డి ప్రసంగిస్తూ పోలీస్ నిఘా, సైబర్ సెక్యూరిటీ మరియు కమ్యూనికేషన్ సిస్టమ్ల వినియోగంతో సహా పోలీసింగ్లో సాంకేతికత పెరుగుతున్న పాత్రను వివరించారు. ఇంజనీర్ల నేతృత్వంలో సాంకేతికతలో పురోగతి ప్రజా భద్రత, చట్ట అమలు మరియు మొత్తం సామాజిక అభివృద్ధిపై ప్రత్యక్ష ప్రభావాన్ని గురుంచి వివరించారు. గౌరవ అతిధి శ్రీ అమర్నాథ్ జులూరి ప్రసంగిస్తూ ఇంజనీరింగ్, ముఖ్యంగా సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్, ఈ రోజు మన ప్రపంచంలో కీలక పాత్ర పోషిస్తోంది. మనము ఉపయోగించే స్మార్ట్ఫోన్లు, మనం ఆధారపడే యాప్లు, అతిపెద్ద కంపెనీలకు శక్తినిచ్చే అల్గారిథమ్ల వరకు, సాఫ్ట్వేర్ ఇంజనీర్లు సాంకేతిక ఆవిష్కరణలకు గుండెకాయగా ఉన్నారు. భవిష్యత్ ఇంజనీర్లుగా మన పాత్ర కేవలం సమర్థవంతమైన కోడ్ని సృష్టించడం మాత్రమే కాదు, మన పని సమాజాన్ని ఎలా ప్రభావితం చేస్తుంది అనేది చాల ముఖ్యం. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి వి నరసింహులు కళాశాల గత 45 సంవత్రసారాలు యొక్క ప్రగతి ని వివరించారు. వివిధ విభాగాధిపతులు, డైరెక్టర్స్ మరియు సలహాదారులు నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు, మంచి భవిషత్తు గురుంచి సూచనలు మరియు సలహాలు చెప్పారు.

# దేశం దాటిన స్వదేశం పై తగ్గని మమకారం



మరిపెడ, (శుభోదయం న్యూస్ ) : గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో విద్యాభివృద్ధితోనే పేదరికం నిర్మూలన జరుగుతుందని బలంగా నమ్మిన ఓ ఎన్ఆర్ఐ దేశం దాటిన తను మాతృదేశంపై మమకారంతో విద్యార్థులకు మోటివేషనల్ తరగతులు నిర్వహిస్తూ పలువురి ప్రశంసలు అందుకుంటున్నాం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రానికి చెందిన గంట్ల సుదర్శన్ రెడ్డి ఉద్యోగరీత్యా లండన్ తదితర దేశాల్లో స్థిరపడినప్పటికీ దేశంపై మమకారంతో స్థానిక విద్యార్థుల్లో సైతం విదేశీ విద్య విదేశీ ఉద్యోగం సంపాదించి ఉన్నతమైన స్థానాల్లో రాణించాలన్న సంకల్పం పెట్టుకొని ప్రభుత్వ విద్యాసంస్థల్లోని విద్యార్థులకు మోటివేషనల్ తరగతులను నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా ఇంపాక్ట్జాతీయ వ్యవస్థాపకులు గంప నాగేశ్వరరావు, డాక్టర్ ఆదినారాయణ రెడ్డి ల ఇందులో ఇంపాక్ట్ ట్రైన్ ది ట్రైనర్ 165 బ్యాచ్ లో మెరుగైన శిక్షణ పొంది మెరిట్ ట్రైనర్ గా నిలిచారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ విశ్వనాథంతో ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. నా బడి నా ఊరు నా దేశం అనే నినాదంతో రాష్ట్రంలోని పలు ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు మెరుగైన మెలకువలు నేర్పిస్తూ ఉజ్వల భవిష్యత్తుపై వారి అడుగులు పడేలా తీర్చిదిద్దాలన్నదే తన అంతిమ లక్ష్యమని గంట్ల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.

## రామకోటి సంస్థ మట్టి గణపతుల కరపత్రాలు ఆవిష్కరణ

### రామకోటి రామరాజు కృషి, పట్టుదల అమోఘం

### మెదక్ ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): మట్టి విగ్రహాలే శ్రేష్టమని వినాయక చవితి సందర్భంగా గత 20 సంవత్సరాల నుండి భగవంతుని సేవే మహా భాగ్యంగా భావించిన గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ మట్టి విగ్రహాలనే వాడాలని కరపత్రాలను బుధవారం నాడు మెదక్ ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి గారిచే ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణే లక్ష్యమని గజ్వేల్ లోని రామకోటి సంస్థ గత 20సంవత్సరాల నుండి నిర్వీరామంగా మట్టి గణపతులను ఉచితంగా పంపిణి చేస్తున్న సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు కృషి, పట్టుదల అమోగం అన్నారు. నాడు 20 గణపతిల పంపిణి నుండి మొదలు కొని నేడు 2000 మట్టి గణపతుల వరకు పంపించేయడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ప్లాస్టరప్ ప్యారీస్ తో జీవికోటి ప్రమాదం అని ప్రచారాన్ని ఈ కరపత్రాల ద్వారా రామకోటి సంస్థ తెలియజేయడం ఆదర్శనీయం అన్నారు. రామకోటి సంస్థ స్థాపించి 25 సంవత్సరాల నుండి రామ నామాన్ని లిఖింపజేయడం రామకోటి రామరాజు రామభక్తి నిదర్శనం అన్నారు. భవంతుని సేవ చేయడం అందరికీ సాధ్యం కాదని కొందరికే సాధ్యం అని అది నేడు రామకోటి రామరాజు తన సేవ ద్వారా నిరూపిస్తున్నాడని కొనియాడారు. ఈ కార్యక్రమం కృష్ణాలయం అధ్యక్షులు యెలగందుల రాంచంద్రం పాల్గొన్నారు.

## క్రాప్ లోన్ రెన్యువల్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



శుభోదయం న్యూస్/పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్-04:బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ సముదాయంలో జిల్లాలోని రుణమాఫీ పొందిన రైతుల క్రాప్ లోన్ రెన్యువల్, ఆయిల్ ఫామ్ సాగు అభివృద్ధి, రేషన్ కార్డులేని వారి వివరాల సెకరణ పై సంబంధిత వ్యవసాయ, బ్యాంక్, ఉద్యానవన శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా రుణమాఫీ పొందిన రైతుల క్రాప్ లోన్‌రెన్యువల్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని, రుణమాఫీ కానీ రైతుల ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్ లలో వ్యక్తి పేరు, చిరునామాల మార్పులపై వెంటనే ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత వ్యవసాయ, బ్యాంక్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా ఆయిల్ ఫామ్ సాగుకు సంబంధించి 2024-25 సంవత్సరానికి నిర్ణయించిన లక్ష్యాలను వేగవంతంగా పూర్తి చేయాలని, అధికారులు రైతులు సమన్వయంతో పనిచేయాలని, ప్రస్తుతం ఉన్న ఆయిల్ ఫామ్ పంటసాగు వద్ద రైతులతో సమీక్ష నిర్వహించి, వారికి ప్రత్యక్షంగా సాగు విత్తనాలు, పంటకాలం, సాగు విధానం వివరించాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులతో అన్నారు. జిల్లాలోని మండల స్థాయి అధికారులతో రేషన్ కార్డులు లేని వారి కుటుంబ సభ్యుల వివరాలకు సర్వే నిర్వహించి, పూర్తి జాబితాను సమర్పించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్ మోహన్ రెడ్డి,ఎల్.డి.ఎం వెంకటేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్, కోర్టు లైసెన్ ఆఫీసర్స్ తో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసిన సిపి

### నిందితులకు శిక్ష పడటంలో కోర్టు కానిస్టేబుల్ బాధ్యత చాలా కీలకమైనది

### అన్ని గౌరవ కోర్ట్ లలో వీసీ ద్వారా అండర్ ట్రయల్ ఖైదీలను ప్రవేశపెట్టాలి: పోలీస్ కమీషనర్ శ్రీ ఎం.శ్రీనివాస్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్):కోర్టు డ్యూటీ ఆఫీసర్ లు నేరస్థులు శిక్షల నుండి తప్పించుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించి నేరస్తులకు శిక్ష పడుటకు కృషి చేయాలని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.,(ఐజి) అన్నారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిదిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిదిలోని పోలీస్ స్టేషన్ లలో పనిచేస్తున్న కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్, కోర్టు లైసెన్ ఆఫీసర్స్ తో కమీషనరేట్ లో సిపి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ డిజిపి ఆధ్వర్యంలో జరిగిన హై లెవెల్ కమిటీ మీటింగ్ తరువాత డిజిపి యొక్క ఆదేశాల మేరకు కోర్ట్ లలో అండర్ ట్రయల్ ఖైదీలని నేరుగా జైలు నుండి పోలీసు ఎస్కార్ట్ ద్వారా కాకుండా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రవేశపెట్టాలని కోర్ట్ కానిస్టేబుల్ లకు సూచించడం జరిగింది.



దీనివలన పోలీసుల యొక్క పని భారం తగ్గుతుందని దాని ద్వారా సమయం ఆదా అవుతుందని నేరస్తులు జైలు నుండి కోర్టుకు తీసుకువెళ్లే సమయంలో పారిపోయే అవకాశం కూడా ఉండదని అన్ని కోర్టులలో వీసీ ద్వారానే అండర్ ట్రయల్ ఖైదులను ప్రవేశపెట్టాలని, అదేవిధంగా నేరస్థులకు శిక్ష పడే విధంగా సాక్షలను ప్రవేశపెట్టి ట్రయల్ సజావుగా జరిగే విధంగా చూడాలని సిపి కోర్టు లైజన్, కోర్టు డ్యూటీ అధికారులకు సూచించడం జరిగింది. నిందితులకు శిక్షలు పడేటట్లు సాక్షులను మోటివేషన్ చేయాలన్నారు. ప్రతీ కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని, షెడ్యూల్ ప్రకారం సాక్షులను కోర్టులో హాజరుపర్చాలని సూచించారు. పెండింగ్ కేసులు వెంటనే డిస్పోజల్ చేయాలని, నేరస్తులకు శిక్షలు పడితే నేరాలు తగ్గుముఖం పడతాయన్నారు. నేరస్తులకు శిక్షలు పడేవిధంగా కృషిచేయాలని, కన్విక్షన్ రేటును పెంచాలని అన్నారు. కోర్టు నందు ఎఫ్ఐఆర్ లను సరైన సమయంలో అందించాలని కేసుల్లో ఉన్నటువంటి ప్రాపర్టీని సరైన సమయంలో కోర్టు నందు డిపాజిట్ చేయాలి. కోర్టులో బాధితులకు న్యాయం జరిగే విధంగా నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషిచేయాలని, నేరస్తులకు వారంట్స్, సమన్స్, సత్వరమే ఎగ్జిక్యూటివ్ అయ్యే విధముగా చర్యలు తీసుకోవాలని, కోర్టు ప్రాసిక్యూషన్ కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు తెలియజేయాలని, కేసు ట్రయల్స్ సమయములో పబ్లిక్ ప్రాసిక్యూటర్ యొక్క సలహాలు సూచనలు పాటించాలని, కోర్టు పెండింగ్ ట్రయల్ కేసులు, వారెంట్స్, సమన్స్, సి.సి.టి.యన్.యస్ లో ( కోర్ట్ మానిటరింగ్ సిస్టమ్) లో డాటా ఎంటర్ చేయాలని సూచించారు. కోర్టు నందు ట్రయల్ జరిగిన కేసులు ఎంటర్ చేసినచో పెండింగ్ లేకుండా వుంటుందని తెలిపారు. భాదితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, భాదితులకు మరింత నమ్మకం పెరిగేలా ప్రతి ఒక్క అధికారి పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు , ఎసిపి ప్రతాప్, సురేంద్ర సిసి ఆర్ బి ఇన్స్పెక్టర్ బుద్దే స్వామి ,ఆర్ ఐ లు దామోదర్, వామన మూర్తి,సంపత్ పెద్దపల్లి,మంచిర్యాల జోన్ ల కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన సేవలు అందించాలి కలెక్టర్ వల్లూరి క్రాంతి



పటాన్చెరు : (శుభోదయం న్యూస్) సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులను వైద్య సేవలు అందించాలని కలెక్టర్ వల్లూరి క్రాంతి ఆదేశించారు. జిన్నారం మండల ప్రభుత్వ ఆస్పత్రిని బుధవారం ఆకస్మితంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే వారితో మాట్లాడి వైద్యం ఎలా అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అంటూ వ్యాధులు ప్రబాలకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి డాక్టర్ గాయత్రి దేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు అక్రమిస్తే చర్యలు తప్పవు



పటాన్చెరు :(శుభోదయం న్యూస్) సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం కాజిపల్లి, ఐడిఏ బొల్లారం మున్సిపల్ లో జిల్లా పాలనాధికారి వల్లూరి క్రాంతి పర్యటించారు. కాజిపల్లి గ్రామంలోని 181 సర్వే నెంబర్ లోని కాలనీ సమస్యలతో పాటు,బొల్లారం పి హెచ్ సి మోడల్ స్కూల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ భూముల్లో ఎలాంటి అక్రమణాలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం తాసిల్దార్ బిక్షపతి,బొల్లారం మున్సిపల్ చైర్మన్ కొలాన్ రోజా బాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## జిన్నారం గ్రామానికి చెందిన బొంతపల్లి సతయ్య గౌడ్ కుటుంబని పరామర్శించిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్




పటాన్చెరు(శుభోదయం న్యూస్):జిన్నారం గ్రామానికి చెందిన బొంతపల్లి సత్తయ్య గౌడ్ గత శనివారం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ నేపథ్యంలో వారి కుటుంబాన్ని నేడు పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారితో పాటు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకటేశం గౌడ్,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజేష్,బిఆర్ఎస్ మండల యువజన విభాగం అధ్యక్షుడు రామకృష్ణ, తదితరులుపాల్గొన్నారు.

## గాయత్రి విద్యానికేతన్ లో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ




ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో(శుభోదయం న్యూస్):పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో ఈ రోజు పాఠశాల పోషకులకు మట్టి వినాయక విగ్రహాలను గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ రజనీ దేవి దంపతులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణంగా హిందువుల పండుగలన్నీ ప్రకృతికి అనుగుణంగా ఉండేవే వినాయక చవితి పండుగ అందరూ ఆనందంగా కోలాహలంగా జరుపుకునే పండుగ మనం మట్టితో చేసే గణపతి విగ్రహం పంచమహాభూతాల సమాహారం ఆ మట్టి ప్రతిమను పూజించటం ద్వారా పంచభూతాలను వాటి అధిష్ఠాన దేవతలను పూజిస్తున్నాం అన్నమాట ఈ ప్రయోజనం ఇతర పదార్థాలతో చేసే గణపతి మూర్తులను ఆరాధించడం వల్ల కలగదు మన పర్యావరణాన్ని నీటిని కలుషితం చేసే రసాయనాలు కృత్రిమ రంగులు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసిన వినాయక విగ్రహాలను పూజించి వాటిని నిమజ్జనం చేయడం వల్ల నీరు కలుషితమై పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుంది కావున ఎలాంటి పర్యావరణానికి హాని చేసే పదార్థాలు వాడకుండా కేవలం మట్టితో తయారు చేసిన విగ్రహాలను వాడి పర్యావరణ పరిరక్షణలో మన వంతు పాత్ర పోషించాలనే ఒక సదాశయంతో ఈ రోజు విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు తెలుపుతూ అందరికీ ముందస్తు వినాయక చతుర్థి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## రూ.1.73 కోట్లు కళ్యాణ లక్ష్మీ షాది ముభారక్ చెక్కులు పంపిని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు పెద్దపల్లి పట్టణం ఆర్యవైశ్య భవనంలో బుధవారం 173 మంది కళ్యాణ లక్ష్మీ షాది ముభారక్ లబ్ధిదారులకు రూ. 1,73,45,097 చెక్కులను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో నియోజకవర్గంలో పలు దఫాలుగా కల్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశామని తెలిపారు ఈనెల 17న రెండో విడత ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రభుత్వం పెద్ద ఎత్తున చేపడుతుందని గతంలో దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వం అందించే పథకాలలో కొన్ని అందకపోవడంతో తిరిగి రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు 17 న అర్హులైన ప్రతి ఒక్కరి నుండి అధికారులే లబ్ధిదారుల ఇండ్ల వద్దకు వచ్చి దరఖాస్తులు తీసుకుంటారని చెప్పారు గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు అందించిన పాపాన పోలేదని మండిపడ్డారు ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి అర్హులైన నిరు పేదలందరికీ రేషన్ కార్డు అందించే విధంగా కృషి చేస్తుందని అభయమిచ్చారు సబ్బండ వర్గాల ప్రజలకు మేలు చేసేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు కాంగ్రెస్ చేసే మంచి పనులను ఓర్వలేక ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలకు తెరలేపాయని వారికి ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు ప్రజల కోసమే తాము పని చేస్తామని ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తానని హామీ ఇచ్చారు కార్యక్రమంలో తహసీల్దార్ రాజ్ కుమార్ నాయకులు నూగిల్ల మల్లయ్య ఎడెల్లి శంకర్ బూతగడ్డ సంపత్ మస్రత్ ఈర్ల స్వరూప నెత్తెట్ల కుమార్ కొమ్ము శ్రీనివాస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారుఈ కార్యక్రమంలో పెద్దపల్లి తహసీల్దార్ రాజ్ కుమార్ పట్టణ కౌన్సిలర్లు మండల మాజీ సర్పంచ్లు ప్రజా ప్రతినిదులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు లబ్దిదారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో పనిచేస్తున్న బోధన బోధనేతర సిబ్బందిని తొలగిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి

### మాదిగ జన చైతన్య సమితి

### పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల రమేష్ డిమాండ్



రామగుండం:(శుభోదయం న్యూస్):గురుకులాల కార్యదర్శి డా. వి ఎస్ అలుగు వర్షిణి గురుకులాల్లో పనిచేస్తున్న పార్ట్ టైం బోధన బోధనేతర సిబ్బందిని తొలగిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాదిగ జన చైతన్య సమితి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల రమేష్ మాట్లాడుతూ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల్లో గత కొన్ని సంవత్సరాల నుండి నీతి నిజాయితీగా పనిచేస్తూ పిల్లల విద్యాభివృద్ధికి తోడ్పాటును అందిస్తూ రెగ్యులర్ టీచర్స్ తో సమానంగా పనిచేస్తూన్న రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 6000 మందిని మూడు నెలల నుండి కనీసం జీతాలు కూడా ఇవ్వకుండా అర్ధాంతరంగా వారిని విధుల నుండి తొలగించడం ఎస్సీ ఎస్టీ , బీసీ బహుజనుల పిల్లల విద్యాభివృద్ధిని కాల వ్రాసే మీ కుట్రల ప్రణాళిక పుస్తకంలోని ఒక పాఠ్యాంశంగా పెట్టుకొని మొన్నటి వరకు ట్రాన్స్ ఫర్ లని ప్రమోషన్స్ అని విద్యా సంవత్సరం మొదలైన నాటి నుండి క్లాసులు జరగకుండా చేసి ఇప్పుడు తాత్కాలిక ప్రాతి పదికన పనిచేసే వారిని తొలగించడం దారుణమని, విద్యాసంవత్సరం మొదలైన నాటి నుండి అట్టడుగు వర్గాల అభివృద్ధి విద్యతోనే సాధ్యం కనుక విద్యా రంగాన్ని అన్ని విధాలుగా ఆగం చేస్తూ మీ కుట్రల కబంద హస్తాలతో మా పిల్లల జీవితాలను చిదిమేస్తూ పైశాచిక ఆనందాన్ని పొందుతూ వున్నారనీ,ఇప్పటికే మా పిల్లలు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గురుకులాల్లో ఆరకొర సౌకర్యాలతో ఆకలి కేకలతో అలమటిస్తూ నాన్యత పరిశుభ్రత లేని ఆహారం తిని ఫుడ్ పాయిజన్ పాము కాట్లతో విష జ్వరాలతో సమీదల్లా రాలిపోతున్నా స్పందించని ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిసి విధుల నుండి తొలగించిన వారందరిని కాంట్రాక్టు పద్దతిలో విధుల్లోకి తీసుకొని వారందరికి ఉద్యోగ భద్రత కల్పిస్తూ గురుకులాల్లో 2017 వ సంవత్సరంలో మెను ప్రకారం ఇప్పుడు పెరిగిన ధరల కనుగుణంగా కాస్మోటిక్స్,మెస్ ఛార్జీలు పెంచి పిల్లలకు నాణ్యమైన విద్య వైద్యం పౌష్టికాహారం పరిశుభ్రమైన మౌలిక వసతులు కల్పిస్తూ గురుకులాల్లో చదువుతున్న పిల్లలకు న్యాయం చేయాలని, వెంటనే సెకండ్ హిందీ పోస్ట్ లు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే బ్రహ్మ కుమారిస్ సంస్థను వెంటనే తొలగించాలని ఆయన పేర్కొన్నారు. ప్రైవేటు సంస్థల వల్ల గురుకులాలో నష్టం ఎదురవుతుందని ఆయన ప్రభుత్వానికి గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలంటే పోలీస్ అనుమతి తప్పనిసరి!




టంగుటూరు, (శుభోదయం న్యూస్ ): వినాయక చవితి పర్వదినం సందర్భంగా బహిరంగ ప్రదేశాలలో విగ్రహాలు ఏర్పాటు చేసుకునే వాళ్ళు, తప్పనిసరిగా పోలీస్ అనుమతి తీసుకోవాలని టంగుటూరు ఎస్సై నాగమల్లేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్రహ ఏర్పాటు అనుమతులు పొందేందుకు, విధి విధానాలను తెలుసుకునేందుకు 7995095800 నంబర్ కి హాయ్ అని మెసేజ్ చేస్తే, విధివిధానాలను తెలియజేస్తామన్నారు. కనుక ప్రజలు తప్పనిసరిగా నిబంధనలను పాటించాలని కోరారు.

## పాఠశాలాల కమిటీ చైర్మన్ లు పాఠశాలలను విధిగా సందర్శించాలి

### ఎం ఈ ఓ తిరుపాల్ నాయక్



నల్లచెరువు (శుభోదయం న్యూస్): పాఠశాలల కమిటీ చైర్మన్ లు విధిగా తమ పరిధిలోని పాఠశాలలను సందర్శించాలని ఎంఈఓ తిరుపాల్ నాయక్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల విద్యాధికారి కార్యాలయంలో మండల వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక, ప్రాథమికోన్నత కేజీబీవీ,ఏపీఎంఎస్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు,యాజమాన్య కమిటీ చైర్మన్ లకు, గ్రామ సచివాలయ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో శకుంతల ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ తిరుపాల్ నాయక్ మాట్లాడుతూ డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం, పాఠశాలలో మరుగుదొడ్లు వంటి వాటినీ పరిశీలించి వాటి నాణ్యతను మెరుగుపరుచుటకు తీసుకోవలసిన చర్యల గురించి అవగాహన కల్పించారు. ప్రతి సోమవారం గురువారం గ్రామ సచివాలయ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు, బుధవారం,శుక్రవారం పాఠశాల యాజమాన్యం కమిటీ చైర్మన్ లు పాఠశాలలను విధిగా సందర్శించి మధ్యాహ్నం బడి భోజనం నాణ్యతను,మరుగుదొడ్ల పరిశుభ్రతను పరిశీలించి వాటి ఫోటోలను యాప్ నందు పొందపరచాలని సూచించారు. ప్రతి పాఠశాలలో మరుగుదొడ్లను శుభ్రపరచడానికి ఆయాలు ఉన్నారని తెలిపారు. టీఎంఎఫ్ పేరుతో అన్ని రకాల కెమికల్స్, క్లీనింగ్ టూల్స్ ప్రభుత్వం సరఫరా చేస్తోందని పేర్కొన్నారు. పాఠశాలలలో మరుగుదొడ్లు శుభ్రంగా లేకపోవడం కారణంగా విద్యార్థులు అనారోగ్యాల బారినపడి డ్రాప్ అవుట్స్ పెరుగుతాయన్నారు. ఇలాంటి వాటిని అరికట్టడానికి గ్రామ సచివాలయ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు పాఠశాల యాజమాన్య కమిటీ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాఠశాలల యాజమాన్య కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడి విగ్రహాలకు అనుమతి తప్పనిసరి


### వినాయక చవితి జాగ్రత్తల కరపత్రాలను విడుదల చేసిన తాహసిల్దార్



నల్లచెరువు (శుభోదయం న్యూస్): వినాయక చవితి సందర్భంగా విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని మండల ఎస్సై కేయం లింగన్న పేర్కొన్నారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు మండలంలోని ప్రజలు ముస్లిం పెద్దలు విగ్రహ కమిటీ సభ్యులతో ఆయన పీస్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల తాహసిల్దార్ రవికుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విగ్రహాల ఏర్పాటుకు తప్పనిసరిగా పోలీసు వారి అనుమతులు తీసుకోవాలని తెలిపారు. సింగిల్ విండో పద్ధతి ద్వారా పోలీస్ పర్మిషన్ తీసుకొని తగిన జాగ్రత్తలతో గణేష్ మండపాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. గణేష్ మండపాల ఏర్పాటు మండపాల సెక్యూరిటీ మైకులు, ఊరేగింపు సమయంలో ఉపయోగించే వాహనంలో వంటి వివరాలను తప్పనిసరిగా పోలీస్ వారికి తెలియజేయాలన్నారు ఎటువంటి మతకల్లోలాలకు పాల్పడిన ఇతరులను ఇబ్బందులకు గురిచేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు పాండవులు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా జరుపుకోవాలని కోరారు. అనంతరం వినాయక మండపాల నియమ నిబంధనలతో కలిగిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల వినాయక చవితి కమిటీ సభ్యులు, మండల కాజీ అమీర్ ఖాన్, సచివాలయ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర రాష్ట్రంలో బిజెపి పార్టీకి ఇంత ఆదరణ లభించటం ఎంతో సంతోషంగా ఉంది

మాజీ ఎమ్మెల్సీ, బిజెపి పార్టీ నాయకులు అన్నం సతీష్ ప్రభాకర్



బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 4 : బాపట్ల జిల్లా బిజెపి పార్టీ జిల్లా కార్యాలయం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ, బిజెపి పార్టీ నాయకులు అన్నం సతీష్ ప్రభాకర్ మాట్లాడారుఆంధ్ర రాష్ట్రంలో బిజెపి పార్టీకి ఇంత ఆదరణ లభించటం ఎంతో సంతోషంగా ఉందని. బిజెపి పార్టీ సభ్యత్వం కోసం ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సభ్యత్వాలు చేయించుకుంటున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ప్రజలు ఎలా అయితే స్వచ్ఛందంగా ముందుకొచ్చి బిజెపి పార్టీకి సభ్యత్వం



తీసుకుంటున్నారో బిజెపి పార్టీ కూడా ప్రజలకు అలాగే అండగా ఉంటుందని అన్నారుప్రజలకు ఏ సమస్య వచ్చినా బాపట్ల నియోజకవర్గం నుంచి బిజెపి పార్టీ. ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటుందని అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారుకూటమి ప్రభుత్వం ఎలా అయితే ఏర్పడటానికి ప్రజలు కృషి చేశారో వారి సమస్యల మీద పోరాడే బాధ్యత బిజెపి పార్టీ కూడా ఉందని అన్నారు ప్రజలకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా బిజెపి పార్టీ మీ అందరికీ తోడుగా నిలుస్తుందని మాపైన మీరు ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చెయ్యకుండా మీకు ఎప్పుడూ అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపడతామని బిజెపి పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు రాబోవు రోజుల్లో బిజెపి పార్టీ బలోపేతానికి బాపట్ల జిల్లాలో ఉన్న ప్రజలందరూ కృషి చేయాలని పార్టీ సభ్యత్వం సంఖ్య ఇంకా పెరిగేలాగా కార్యకర్తలు నాయకులు కార్యాచరణ చేయాలని మాజీ ఎమ్మెల్సీ బీజేపీ పార్టీ నాయకులు అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు.


## రైతుల భూములకు ఎలాంటి డోకా లేదు

జిల్లా కలెక్టర్, లోతోటి శివ శంకర్



సిద్ధవటం, సెప్టెంబర్ 4, (శుభోదయం న్యూస్):సిద్ధవటం మండలం గుండ్ల మూల గ్రామంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కడప జిల్లా కలెక్టర్ లో తోటి శివ శంకర్ కాలుష్య నియంత్రణ పర్యావరణ ప్రజా అభిప్రాయ సేకరణకై మూలపల్లె గ్రామంలో గ్రామసభ ఏర్పాటు చేశారు పెన్నా నది పరివాహ ప్రాంతాల్లో ఉన్న రైతులు కలెక్టర్ దృష్టికి ఇసుక తవ్వకాలు వల్ల పెన్నా నది ఆనుకొని ఉన్న భూములు కోతకు గురైపోతాయని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు పెన్నా నది పరివాహ ప్రాంతాల్లో ఇసుక తవ్వకాలు వల్ల మీ భూములకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రాష్ట్ర ప్రభుత్వ నిబంధన ప్రకారం తవ్వకాలు జరుగుతాయని అక్టోబర్ నెలలో మరో మారు గ్రామసభ ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు ఆ ప్రాంత రైతులు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా మా పంట పొలాల వద్ద ఇసుక తవ్వకాలు జరుగుతూ ఉన్నాయని దాని ప్రభావం వల్ల పొలాలు కోతకు గురైపోతున్నాయని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఇసుక గుత్తేదారులు గడిచిన రోజుల్లో ఇసుక తవ్వకాలు అడ్డగోలుగా జరిగాయని ఇకపై అలా జరగదని ప్రభుత్వ నిబంధన ప్రకారము రైతులకు భూములకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తవ్వకాలు ఉంటాయని రైతులకు తెలియజేశారు ప్రతి ఒక్కరు కూడా ప్రభుత్వ ఆదేశాలు పాటించాలని ఇసుక రీచ్ వల్ల గ్రామపంచాయతీ అభివృద్ధి చెందుతుందని రైతులకు ఎలాంటి డోకా ఉండదని తెలియజేశారు గతంలో ఇసుక తవ్వకాలు అడ్డగోలుగా జరిగాయని ఇసుక కాంట్రాక్టర్లు నిబంధన ఉల్లగించి తవ్వకాలు జరిపారని ఇప్పుడు అలాంటివి ఏమీ ఉండదని రైతులకు తెలియజేశారు అయితే కొంతమంది ఇసుక రిచ్ పై అనుమతులు ఇవ్వొద్దు అంటూ వరుసగా గ్రామ సభలో ఫిర్యాదులు చేయడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నట్లు గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు గత ప్రభుత్వంలో ఇలాంటి గ్రామసభలు ఎలాంటివి జరపకుండా అడ్డగోలుగా నిబంధనలు వ్యతిరేకించి ఇసుక తరలిస్తే ఫిర్యాదులు ఎవరైనా చేశారంటూ పలువురు అభిప్రాయ వ్యక్తం చేశారు కొత్త ప్రభుత్వం వచ్చాక ప్రజల అభిప్రాయం మేరకే రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుంటే కొంతమంది పని కట్టుకొని ఫిర్యాదులు చేయడంపై కొంతమంది అసహనం వ్యక్తం చేశారు జిల్లా కలెక్టర్ లో తోటి శివశంకర్ ను ఘనంగా పలు ప్రజా ప్రతినిధులు శాలువతో సత్కరించారు ఈ కార్యక్రమంలో పర్యావరణ శాఖ ఇంజనీర్ శ్రీనివాసరావు కడప ఆర్డీవో వెంకటపతి, మైన్స్ శాఖ డిడి రవి ప్రసాద్, రాయల్టీ ఇన్స్పెక్టర్ విమల, అసిస్టెంట్ జియాలజిస్ట్ శ్రీనివాసులు సిద్ధవటం మండల తాసిల్దార్ మురాద్వావలీ మండల అభివృద్ధి అధికారి జవహర్ బాబు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మానస మండల విస్తరణ అధికారి పులి రాంసింగ్ అగ్రికల్చర్ ఏవో రమేష్ రెడ్డి మండల ఆర్ ఐ అనురాధ, వీఆర్వో చలపతి పంచాయతీ సెక్రెటరీ రిహాన్ ఏపిఎం వెంకటేశ్వర్లు గ్రామ సర్పంచ్ ఆవుల వెంకట సుబ్బమ్మ మాజీ సర్పంచ్ రాజశేఖర్ యాదవ్ జడ్పిటిసి సభ్యులు శ్రీకాంత్ రెడ్డి పుత్త రామచంద్రయ్య చెంచయ్య నాయుడు మల్లు వెంకట సుబ్బారెడ్డి నాగ ముని రెడ్డి సుబ్బారెడ్డి రిటైర్డ్ ఫారెస్ట్ గార్డ్ గంగన్న రామ్మోహన్ నాయుడు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు ఎలాంటి అవాంఛనీయ సంఘటన చేయకుండా మండల ఎస్సై చిరంజీవి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## సిద్ధవటం పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ



సిద్ధవటం, సెప్టెంబర్4, (శుభోదయం న్యూస్ ): మండల కేంద్రమైన సిద్ధవటం పోలీస్ స్టేషన్ బుధవారం కడప జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆకస్మిక తనిఖీ చేసి పలు రికార్డు పరిశీలించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎస్సైలు పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి పిటిషన్ తీసుకొని నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకోవాలని ఆదేశించారు ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో నిర్దిష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు పాత నేరస్తులు నడవడిక ఎలా ఉందో వ్యక్తిగతంగా మాట్లాడి వారి జీవన విధానం డబ్బు ఎలా సంపాదిస్తున్నారు అని తెలుసుకోవాలన్నారు పాత నేరస్తులు నేరాల్లో పాల్గొంటున్నారా లేదా అనే సమాచారాన్ని వారితో మాట్లాడి వివరాలు సేకరించాలని ఆయన ఆదేశించారు వారి రోజువారి కార్యక్రమాలపై ప్రత్యేక నిఘావేసి ఉంచాలని, వివిధ కేసుల్లో పట్టుబడ్డ వాహనాలకు త్వరగా డిస్పోజ్ చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు పోలీస్ స్టేషన్ ఆవరణము పరిశుభ్రంగా ఉంచుకోవాలని పారిశుద్ధంపై తగు చర్యలు తీసుకోవాలన్నారు వారంలో ఒకరోజు పిటిక్ వర్క్ లో భాగంగా పరిసర ప్రాంతాలు శుభ్రంగా పెట్టుకోవాలని తెలియజేశారు ప్రతిరోజు గ్రామాలకు వెళ్లి ప్రజలతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేయాలని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పల్లె ప్రాంతాల్లో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ ఈ బి జిల్లా అదనపు ఎస్పీ వెంకట రాములు ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణంరాజు నాయక్ మండల ఎస్సై వెంకట నాగ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు అండగా జనసేన పార్టీ!



టంగుటూరు (శుభోదయం న్యూస్) : అమరావతి వరద బాధితుల సహాయార్థం ఈ నెల 8 వ తేదీ అనగా ఆదివారం నాడు ప్రకాశం జిల్లా కొండేపి నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో అమరావతి వరద బాధితులకు అండగా నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని జనసేన పార్టీ కొండపి నియోజకవర్గ సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 150 మందికి సరిపడా నిత్యవసర సరుకులు, ఆహార పదార్థాలను సిద్ధంగా ఉంచామని, ఈనెల 8వ తేదీ ఆదివారం నాడు పంపిణీకి అమరావతి బయలుదేరి వెళ్లనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల జనసేన పార్టీ అధ్యక్షులు, నాయకులు, వీర మహిళలు ఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనున్నట్లు ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా ఎవరైనా దాతలు సహాయం చేయాలనుకుంటే 9848160828 నంబర్లు సంప్రదించాలని మనోజ్ కుమార్ కోరారు.

## భారీ వర్షాలకు నష్టపోయిన దళిత నిరుపేదలను ఆదుకోవాలి

జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం కట్కూరి సందీప్



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్) : పెద్దపల్లి నియోజక వర్గంలో గత వారం రోజుల నుండీ కురుస్తున్న భారీ వర్షాలకు ప్రతీ ఇల్లు తడిచి పోయి కూలిపోతున్నాయి ఏస్సి కాలని పేద వారి ఇంట్లో నీరు చేరి వంట సామాన్లు బట్టలు ఇంటి గోడలు పూర్తిగా తడిచిపోయి కూలే ప్రమాదం ఉన్న కూడా స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు ప్రభుత్వ అధికారులు ఏ ఒక్కరూ కూడా పట్టించుకోవడం లేదు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశి కృష్ణ ఒక్కసారికూడా వచ్చి పేదలను పరమార్శించింది లేదని అక్కడి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు నిత్యం ప్రజల వెంట ఉండే నాయకుడు పెద్దపల్లి స్థానికుడు కట్కూరి సందీప్ ప్రతి గుడిసె గుడిసకి వెళ్లి ప్రజలు పడే ఇబ్బందులను కలెక్టర్ కి వెంట వెంటనే తెలుపుతున్నారు పేదప్రజలకు న్యాయం జరిగే వరకు నా పోరాటం ఆపేదే లేదంటూ ఎంత వర్శంలోనైన తడుచుకుంటూ ప్రజల ఇంటికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకుంటున్న ప్రజా నాయకుడుగ ముందుకు వెళ్తా అంటున్న పెద్దపల్లి పార్లమెంట్ కంటెస్టెడ్ ఎంపీ కట్కూర్ సందీప్..

## ప్రభుత్వ పాఠశాలలో బడిపంతులుగా జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్



సిద్ధవటం, (శుభోదయం న్యూస్): మండల పరిధిలోని మూలపల్లి గ్రామంలో బుధవారం కడప జిల్లా కలెక్టర్ లో తోటి శివశంకర్ మండల ప్రజా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థినీ



విద్యార్థుల తో కాసేపు బడిపంతులుగా వ్యవహరించి విద్యార్థులకు ప్రశ్నలు అడిగారు మూలపాల పాఠశాలలో విద్యార్థుల సంఖ్య చాలా తక్కువగా ఉండడంతో విద్యార్థులకు విద్యాబోధనపై ఆసక్తి చూపర్ అన్నారు ఆ పాట ప్రధాన ఉపాధ్యాయులు శ్రీధర్ లో పాఠశాల గురించి అడిగి తెలుసుకున్నారు విద్యార్థుల సంఖ్య చాలా తక్కువగా ఉండటంతో ఉన్న విద్యార్థులను కూడా బెటాలియన్ ప్రభుత్వ పాఠశాలకు తరలిం చాలు అన్నారు.

## సిపిఎం విరాళాల సేకరణ!



టంగుటూరు (శుభోదయం న్యూస్): అమరావతి వరద బాధితుల సహాయార్థం సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో బుధవారం టంగుటూరులో విరాళాల సేకరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ టంగుటూరు మండల కన్వీనర్ మోజెస్, టి రాము, యానాది, టి పాపారావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## మున్సిపల్ నీటి సరఫరా లో అంతరాయం




రామగుండం: (శుభోదయం న్యూస్): గోదావరిఖని పట్టణంలో మెయిన్ పైపు లీకేజ్ మరమ్మత్తు పనులు కొనసాగుతున్న కారణంగా తేదీ05.09.2024 గురువారం నగరంలో నల్లాల ద్వారా నీటి సరఫరా చేయడానికి అంతరాయం ఏర్పడింది.అందువల్ల ఒకరోజు ఆలస్యంగా సరఫరా చేయడం జరుగుతుంది.అనగా గురువారం సరఫరా కావలసిన ప్రాంతాల్లో ఎల్లుండి.అలాగే ఎల్లుండి సరఫరా కావాల్సిన ప్రాంతాల్లో ఆ మరుసటి రోజు సరఫరా చేయడం జరుగుతుంది.కాబట్టి ప్రజలు పొదుపుగా వాడుకొని సహకరించాలని నగరపాలక కమిషనర్ తెలిపారు.

# హైడ్రా గుబులు

- జిల్లాలో పదుల సంఖ్యలో చెరువులు, కుంటలు కబ్జా
- ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో వెలిసిన భవనాలు
- కాంగ్రెస్ సర్కారు నిర్ణయంతో కబ్జాదారుల్లో ఆందోళన



మంచిర్యాల, ‾ జిల్లాల్లో సైతం హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అస్సెట్ ప్రొటెక్షన్) కమిటీలను వేయను న్నట్లు ముఖ్యమంత్రి ప్రక టించడంతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి.

జిల్లాలో జల వనరులను ఆక్రమించి నిర్మించిన పలు వెంచర్లు, ఇళ్లకు అనుమతులు ఇవ్వ డం సంచలనంగా మారింది. నీటిపారుదల శాఖ అధికారులు సైతం పలుచోట్లా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ఆధారాలు ఉన్నాయి. ఇక మున్సిపాలిటీలు, గ్రామాల్లోనూ ఎన్‌వోసీలు ఇవ్వడంతో దర్జాగా అక్రమ కట్టడాలు చేపట్టారు. ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్టీఎల్), చెరువు శిఖం, బఫర్ జోన్ల పరిధిలో యథేచ్ఛగా నిర్మాణాలు చేపట్టిన దృశ్యాలు జిల్లాలో కోకొల్లలుగా ఉన్నాయి. వర్షాకాలంలో చెరువులు, కుంటలు, వాగుల్లోకి చేరాల్సిన వరదనీరు కాలనీలు, రహదారులపై ప్రవహిస్తోంది. హైడ్రా విభాగాన్ని జిల్లాలో విస్తరిస్తే ఈ అక్రమాల భాగోతం బయటపడే అవకాశాలు ఉన్నాయి.

**- జిల్లాలో 840 చెరువులు..**

మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల, చెన్నూరు, బెల్లంపల్లి నియోజకవ ర్గాల పరిధిలో మొత్తం 840 చెరువులు ఉన్నాయి. మంచిర్యాల నియోజక వర్గంలో 99 చెరువులు, కుంటలు ఉండగా, చెన్నూరు నియోజక వర్గంలో 625, బెల్లంపల్లి నియోజక వర్గంలో 215 ఉన్నాయి. వాటిలో చాలా వరకు కబ్జా కోరల్లో మగ్గుతున్నాయి. బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామ పంచాయతీ పరిధిలోగల సర్వే నంబర్ 45లో ఎర్రకుంట చెరువు శిఖం భూమి కబ్జాకు గురైంది. 11 ఎకరాల విస్తీర్ణం ఉండాల్సి ఉండగా సగాని కిపైగా కబ్జా అయింది. పక్కనే రియల్ ఎస్టేట్ వెంచర్ ఏర్పాటు చేసిన వ్యాపారులు శిఖం భూముల్లో రోడ్లు వేసి, విక్రయాలకు పాల్పడ్డారు. చెన్నూరులోని కుమ్మరికుంట చెరువు 971 సర్వే నంబర్‌లో 16.24 ఎకరాల్లో విస్తరించి ఉంది. విచ్చల విడి కబ్జాల కారణంగా ప్రస్తుతం రెండు ఎకరాలకే పరిమితమైంది. చెరువు భూముల్లో పెద్ద భవనాలు వెలిశాయి. మండలంలోని ఎల్లక్కపేట చెరువు సర్వే నంబర్ 187లో 39.23 ఎకరాల్లో విస్తరించి ఉండేది. ప్రస్తుతం చెరువు భూములు 10 ఎకరాల మేర కబ్జాకు గురైంది. జన్నారం మండలంలోని కిష్టాపూర్ ఊర చెరువును ఇద్దరు బీఆర్ఎస్ నాయకులు 8.13 ఎకరాలకు అక్రమంగా పట్టాలు సృష్టించు కున్నారు. మత్స్యకారుల ఆందోళనతో చెరువుకు హద్దులు ఏర్పాటు చేసినప్పటికీ అక్రమ పట్టాలు రద్దు చేయలేదు. మందమర్రి మండలం చిర్రకుంటలోని లొత్తొర్రె చెరువు, ఆదిల్‌పేటలోని ఎర్ర చెరువులు కొంతభాగం కబ్జాలకు గురైనట్లు ఆరోపణలు ఉన్నాయి. భీమారం మండల కేంద్రంలోని సర్వే నంబర్ 570లో 14. 39 ఎకరాల విస్తీర్ణంలో ఊర చెరువు ఉంది. ఇందులో ఎఫ్టీఎల్ పరిధిలో ఉన్న 6.29 ఎకరాల్లో పక్కా భవనాలు వెలిశాయి. మిగతా కొంత భూమిలో అక్రమ వెంచర్లు ఏర్పాటు చేశారు. గతంలో రెవెన్యూ, ఇరిగేషన్ జాయింట్ సర్వే నిర్వహించినప్పటికీ ఇప్పటి వరకు హద్దులు ఏర్పాటు చేయలేదు.

**- జిల్లా కేంద్రంలోనూ..**

జిల్లా కేంద్రంలో ఎనిమిది చెరువులు, కుంటలు ఉన్నాయి. వాటిలో రాముని చెరువు, పోచమ్మ చెరువు, సాయికుంట, చీకటి వెలుగుల కుంటలు పెద్ద మొత్తంలో కబ్జాలకు గురయ్యాయి. రాముని చెరువును ఆనుకొని బడా వెంచర్ ఏర్పాటు చేయగా, బహుళ అంత స్థుల భవనాలు వెలిశాయి. రాముని చెరువుకు గతంలో హద్దులు ఏర్పాటు చేసినప్పటికీ శిఖం భూముల్లో వెలిసిన భవనాలపై చర్యలు తీసుకోలేదు. మంచిర్యాల శివారు సర్వే నంబర్ 406లో 47. 32 ఎకరాల్లో రాముని చెరువు విస్తరించి ఉంది. 37 ఎకరాల మేర శిఖం భూములు ఉన్నాయి. మంచిర్యాల శివారు సర్వే నంబర్ 406లో 47. 32 ఎకరాల్లో రాముని చెరువు విస్తరించి ఉండగా, 37 ఎకరాల మేర శిఖం భూములు ఉన్నాయి. చెరువు సుంద రీకరణ జరుగుతున్న సమయంలో గతంలో ఏర్పాటు చేసిన ప్లాంటేషన్ తొలగించి మరీ స్థలం కబ్జా చేశారు. అలాగే పోచమ్మ చెరువులో సింహభాగం కబ్జాలకు గురైంది. 20 ఎకరాల పై చిలుకు విస్తీర్ణం ఉన్న చెరువు చుట్టూ ఎఫ్టీఎల్ (ఫుల్ టాంక్ లెవల్) పరిధిలో బహుళ అం తస్తుల భవనాల నిర్మాణం జరుగగా, బఫర్ జోన్లలో కూడా అక్రమంగా ఇళ్ల నిర్మాణం చేపట్టారు. జిల్లా కేంద్రంలోని హైటెక్‌సిటీ సమీపంలో రెండెకరాల విస్తీర్ణంలో ఉన్న చీకటి వెలుగుల కుంట దాదాపుగా కనుమరుగైంది. చెరువు చుట్టూ ఇళ్లు ఉండడం, మరోవైపు బడా వెంచర్ ఏర్పాటు కావడంతో చీకటి వెలుగుల కుంటను గుట్టు చప్పుడు కాకుండా మింగేశారు. సాయికుంట చెరువులోనూ అక్రమ కట్టడాలు వందల సంఖ్య లో వెలిశాయి. ఎఫ్టీఎల్ పరిధిలో నిర్మాణాలు వెలిసినా అడిగేవారు కరువయ్యారు.

## రూ.66 కోట్ల పన్ను చెల్లించినస కోహ్లీ.. ధోనీ ఎంతంటే?



ఇంటర్నెట్ డెస్క్: టీమ్‌ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.66 కోట్ల పన్ను చెల్లించాడు. క్రీడాకారులలో ఇదే అత్యధికం.మాజీ క్రికెటర్లు ఎంఎస్ ధోనీ (రూ.38 కోట్లు), సచిన్ తెందూల్కర్ (రూ.28 కోట్లు), సౌరభ్ గంగూలీ (రూ.23 కోట్లు) ఆ తర్వాతి మూడు స్థానాల్లో నిలిచారు. ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య రూ.13 కోట్లు పన్నుగా చెల్లించారని ఫార్చ్యూన్ ఇండియా నివేదిక పేర్కొంది. సెలబ్రిటీల్లో అత్యధికంగా నటుడు విజయ్ రూ.80 కోట్ల పన్ను చెల్లించినట్లు సదరు నివేదిక



వెల్లడించింది.విరాట్ కోహ్లీ ఆస్తి విలువ ప్రస్తుతానికి రూ.1,000 కోట్లు మించి ఉంటుందని అంచనా. స్టార్ క్రికెటర్‌గా మంచి క్రేజ్ సంపాదించుకున్న కోహ్లీ.. ఏటా భారీ మొత్తంలో ఆర్జిస్తున్నాడు. టీమ్‌ఇండియా కాంట్రాక్ట్ ద్వారా బీసీసీఐ నుంచి రూ.7 కోట్లు లభిస్తాయి. మ్యాచ్ ఫీజులు రూపంలోనూ భారీగా ఆదాయం వస్తుంది. ఇక ఐపీఎల్ ద్వారా ఆర్సీబీ జట్టుకు ఆడటం ద్వారా అతడు ఏడాదికి రూ.15 కోట్లు పొందుతాడు. విరాట్ ప్రముఖ బ్రాండ్లకు ప్రచారకర్తగా వ్యవహరిస్తున్నాడు. ఒక్కో యాడ్‌లో నటించేందుకు రూ.7.50 కోట్ల నుంచి రూ.10 కోట్లు ఛార్జ్ చేస్తాడు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం ద్వారా రూ.కోట్లు సంపాదిస్తున్నాడు. ఇక, కోహ్లీ కెరీర్ విషయానికొస్తే.. ఆగస్టులో శ్రీలంకతో జరిగిన వన్డే సిరీస్‌లో ఆడాడు. తర్వాత అతడు భారత జట్టుకు దూరంగా ఉన్నాడు. సెప్టెంబరు 19 నుంచి భారత్, బంగ్లాదేశ్ మధ్య ప్రారంభంకానున్న రెండు టెస్టుల సిరీస్‌తో తిరిగి మైదానంలోకి అడుగు పెట్టనున్నాడు.

శుభోదయం
DIGITAL PAPER
WWW.SUBHODAYAMDAILY.COM
ప్రతి అక్షరం..ప్రజా సమరం......!

## సంపాదకీయం

# హైడ్రాకు ఇంత మద్దతు ఎలా..?

## (విశ్లేషణ)

దాదాపు గత నెల రోజులుగా సమాజంలో ఎన్నో సమస్యలున్నా, వైరల్ ఫివర్స్ వల్ల జనంతో కిటకిటలాడుతున్న ప్రభుత్వ హాస్పిటల్స్‌లో అరకొర వసతులతో ఇబ్బందులు పడుతున్నా, విద్యా రంగ సమస్యలను కనీసం కన్నెత్తి చూడకుండా, గురుకులాల్లో ఎప్పుడూ ఏదో ఒక సమస్యతో విద్యార్థులు రోడ్లు ఎక్కుతున్నా, దేశ రాజకీయాల్లో కీలక పరిణామాలు నెలకొంటున్నా, తెలంగాణ రాష్ట్రం మొత్తం మారుమోగుతున్న ఒకే ఒక్క వార్త హైడ్రా (%న్ణ=ూూ)..! ఇది ఇంత ప్రాచుర్యం పొందడానికి రెండు కారణాలు. ఒకటి సిన్సియర్ ఆఫీసర్‌గా పేరు పొందిన ఐపీఎస్ రంగనాథ్ గారిని కమిషనర్‌గా నియమించడం, రెండు, హైడ్రాను సీఎం రేవంత్ రెడ్డి ఒక సవాలుగా తీసుకోవడం, వీటితో సామాన్య జనాల్లో సైతం ఏదో మంచి జరగబోతోందని పెద్ద నమ్మకం పెట్టుకున్నారు. ప్రభుత్వానికి కింది స్థాయి నుండి భారీ ఎత్తున మద్దతు వస్తుండడంతో పాటు, ఈ నిర్ణయం మూలాన ఒక్కసారిగా ప్రభుత్వం మీద ప్రజల్లో విశ్వసనీయత పెరగడంతో పాటు, సానుకూల ప్రభావం పడినట్లు తెలుస్తుంది.

**ఇబ్బందికి గురవుతున్నది వీళ్లే..!**

హైడ్రా వల్ల పెద్ద మొత్తంలో ఇబ్బందికి గురవుతున్నది బడా వ్యాపారస్తులు, రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు..! వీళ్లకు ముఖ్యంగా రాజకీయ నాయకులతో ఉన్న సన్నిహిత సంబంధాల వల్ల ఏం చేసినా చెల్లుతున్నదనే ధోరణిలో చెరువులు కుంటలు కబ్జాలు చేసి నిర్మాణాలు చేపట్టారు. అధికార పార్టీలోని మంత్రులు, ఎమ్మెల్యేల చుట్టూ తిరిగినా లాభం లేకపోవడం అనేది వీరికి మింగుడు పడని అంశంగా మారింది. అయితే ఇందులో ఎప్పుడూ ఏ పార్టీ అధికారంలోకి వస్తే అందులోకి జంప్ అయ్యి తమ ఆస్తులు కాపాడుకునే వాళ్లకి అసలు కంటి మీద కునుకు ఉండడంలేదు. ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ కబ్జా చేశారా? లేదా అనే స్పష్టత ఇవ్వకుండా నన్ను చంపండి కానీ మా కబ్జాలను కూల్చొద్దు అనడం, దాన్ని కూడా ఎమోషనల్‌గా అదేదో పేదోళ్లకు తమ ఆస్తులను రాసిచ్చినట్టు మాట్లాడినా ప్రజల నుండి సింపతీ పొందలేకపోయారు. అదే విధంగా కేటీఆర్ జన్వాడ ఫామౌస్ గురించి మాట్లాడుతూ లీజ్ తీసుకున్నానని అంటూనే, సర్పంచ్ పర్మిషన్ తీసుకున్నారు అని మాట్లాడి ఇరుక్కుపోయాడు. రాజకీయ నాయకుల ఆస్తులు చాలా వరకు బినామీల పేరు మీదనే ఉంటాయన్న విషయం ప్రజలకు తెలియనిది కాదు.!

**ఇప్పుడు కదుతున్న వాటికి..**

సాక్ష్యాత్తు సీఎం మీడియాతో మా కుటుంబ సభ్యులవి ఉంటే చూపించండి, కంప్లైంట్ ఇవ్వండి దగ్గరుండి కూలగొడుతాం అని మాట్లాడిన మరుసటి రోజే, సీఎం సోదరుడి ఇంటికి నోటీసులు వెళ్లాయి. సీఎం సోదరుడు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల క్రితం కొన్నవాటిని, ఇప్పుడు చెరువులో ఉంది అనడం ఏంటి? అప్పుడు పర్మిషన్ ఎలా ఇచ్చారనడం విస్మయం కలిగించింది. అయితే ఉన్నోడిది కూలగొడితే వాళ్లకు వచ్చే నష్టం పెద్దగా లేకపోవచ్చు, దీని ద్వారా పేదలకు ఒరిగేది కూడా ఏమీ ఉండదు కానీ, కబ్జా చేసిన వారిని కూలగొట్టడంతో సరిపెట్టకుండా శిక్ష పడేలా చేస్తే మళ్లా కబ్జాలు అనేవి పునరావృతం కాకుండా ఉంటాయేమో ప్రభుత్వం ఆలోచిస్తే బాగుంటుంది. అదే విధంగా అప్పట్లో చెరువులు, ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతుంటే ప్రభుత్వం నుండి జీతాలు తీసుకుని కూడా చూసి చూడనట్లు వ్యవహరించిన ప్రభుత్వ అధికారులకు ఏ విధమైన జరిమానాలు, శిక్షలు విధిస్తారో కూడా ప్రభుత్వం ఆలోచిస్తే, మునుముందు ఇట్లా అధికార దుర్వినియోగానికి పాల్పడాలంటే అధికారుల వెన్నుల్లో వణుకు పుట్టే విధంగా చట్టం చేయాలి. కట్టిన వాటిని కంప్లైంట్స్ ఇస్తే తొలగిస్తున్నారు బాగానే ఉంది. కానీ ఇప్పుడు కొత్తగా నిబంధనలకు విరుద్ధంగా ఇస్తున్న పర్మిషన్ల మీద ప్రభుత్వ పరమైన పర్య వేక్షణ ఉందా లేదా అనేది ప్రశ్నార్ధకమే..?

**తిమింగలాలను వదిలి చేపపిల్లలను పడితే..**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టం, **1955** లోని సెక్షన్ **405** ప్రకారం ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే కూల్చే అధికారం ఉన్నది. అలాగే అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ %ూ% నవాబ్ ఖాన్ గులాబ్ ఖాన్ వివాదంలో, తగిన సమయం ఇచ్చి వాటిని స్వయంగా తొలగించక పోతే ఆయా అథారిటీ వాళ్లు ఆయా అక్రమ నిర్మాణాలను తొలగించవచ్చని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. కమిషనర్ తాము చట్ట ప్రకారం విధులు నిర్వర్తిస్తున్నాము అంటున్నారు బాగానే ఉంది కానీ "దున్నపోతుల ఊరేగింపులో లేగదూడలు బలి అయిన్నట్లు" బతుకుదెరువుకని పట్నం వచ్చిన బడుగుజీవులు తల దాచుకునే మార్గం లేక ఏదో చిన్న నిర్మాణం ఏర్పాటు చేసుకుంటే వీరి ప్రతాపం ఈ పేదజనంపై ఉండనంత వరకు ప్రజల నుంచి మంచి స్పందనే వస్తుంది. చెరువులను కాపాడాలనే ఉద్దేశ్యంలో తిమింగలాలను వదిలి చిన్న చేప పిల్లలపై ప్రభుత్వ ప్రతాపం చూపిస్తే ఎంత మద్దతు వస్తుందో అంతకు మించిన వ్యతిరేకత మూటగట్టుకోక తప్పదు. గత ప్రభుత్వంలో దాదాపు ప్రతి నియోజకవర్గ స్థాయిలో ఉన్న వందల ఎకరాల ప్రభుత్వ భూమిని అప్పనంగా ఆయా పదవుల్లో ఉన్నోళ్లకి రెగ్యులరైజ్ చేశారని ఇదే కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విమర్శించింది. వాటిపై కూడా ఉక్కు పాదం మోపి వాటి రిజిస్ట్రేషన్‌లు క్యాన్సిల్ చేస్తే గ్రామ స్థాయి నుండి మద్దతు పెరుగుతుంది.

**విపత్తు నిర్వహణా ముఖ్యమే!**

మరోవైపున ప్రజల సమస్యలను దారి మళ్లించేందుకు ఒక తాత్కాలిక ఆయుధంగా హైడ్రాను వాడుతున్నారు అనేది ప్రతిపక్షాల ఆరోపణ. దీనికి పనితనమే సమాధానంగా ఉండాల్సిన అవసరం ఉంది. మీడియా కూడా దీన్నే ప్రధాన శీర్షికలుగా వేస్తే సామాన్యుల సమస్యలు నీరుగారిపోయే ప్రమాదం లేకపోలేదు. హైడ్రా కేవలం కూలగొట్టుడే దాని పని కాదు, వరదల వేళ ప్రజలకు అంతరాయం కలగకుండా విపత్తుల నిర్వహణ కూడా వారి ప్రధాన బాధ్యతే! మరీ ముఖ్యంగా బుల్డోజర్ రాజ్యానికి కాంగ్రెస్ వ్యతిరేకమని సాక్ష్యత్తూ ప్రియాంక గాంధీనే ప్రకటన చేశారు, ఇక్యకులు మాత్రం ఇదే సత్వర న్యాయ పరిష్కారం అన్నట్టుగా ప్రతుండడం విరోధభాసే..! ఎవడిదో ఉన్నోడిది పడగొడితే జనం జీవితాల్లో వచ్చే గొప్ప మాచారం చేస్రు ఏమి రాదు, వాడి అక్రమ ఆస్తులను జాతీయం చేయడమో, పేదలకు పంచడం వంటి విప్లవాత్మక నిర్ణయాలు ప్రభుత్వాలు తీసుకుంటే పేద ధనిక వర్గాల మధ్యనున్న వ్యత్యాసాన్ని తగ్గించవచ్చు, ప్రభుత్వం తీసుకునే అనేక నిర్ణయాల్లో ఇదొకటి మాత్రమే..! కానీ ఇదే అన్నింటికీ పరిష్కార మార్గం అయితే కాదు.

# హిట్లర్‌ని మించి పాలిస్తున్న ఆ దేశాధ్యక్షుడు..

# వరదల విధ్వంసాన్ని ఆపలేదంటూ 30 మంది అధికారులకు ఉరి శిక్ష





ఢిల్లీ : ప్రస్తుతం నియంత ఎవరు అంటే వెంటనే ఉత్తర కొరియా దేశాధ్యక్షుడు కింగ్ కిమ్ జోంగ్-ఉన్ గుర్తుకొస్తాడు. అలనాటి హిట్లర్ పాలనకు ఏ మాత్రం తగ్గని విధంగా రకరకాల రూల్స్.. శిక్షలతో దేశాన్ని పాలిస్తున్నాడు. అయితే ప్రస్తుతం చాలా దేశాలలో నేరాలకు ఉరి శిక్ష విధించడం కంటే జీవిత జైలు శిక్షను అమలు చేస్తున్నారు. చాలా తీవ్రమైన నేరం అనుకుంటేనే మరణశిక్ష విధించబడుతుంది. అదే సమయంలో చాలా దేశాల్లో మరణశిక్ష ను రద్దు చేశారు కూడా. అయితే తాజాగా ఉత్తర కొరియా దేశంలో తమ దేశ అధికారులకు మరణశిక్షను విధిస్తున్నట్లు ప్రకటించింది. ప్రపంచానికి ఒక్కసారిగా షాక్ ఇచ్చింది. ఇటీవల ఉత్తర కొరియాలో భయంకరమైన వరదలు సంభవించాయి, ఇందులో 4 వేల మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ప్రజల ఇళ్లు ధ్వంసమయ్యాయి. భారీ ప్రాణ నష్టం జరిగింది, ఆ తర్వాత ఇప్పుడు దేశ పాలకుడు కింగ్ కిమ్ జోంగ్-ఉన్ వరదను ఆపలేకపోయిన నేరానికి తమ దేశ అధికారులకు జైలు శిక్ష విధించలేదు, జరిమానా విధించలేదు.. ఏకంగా నేరుగా ఉరి తీయబడ్డారు. అది కూడా ఒక్కరు కాదు ఇద్దరు కాదు 30 వ ం ది అధికారులు ఉరి శి క్ష ను అనుభవించారు.

దే శ ం లో భయంకరమైన వరద వచ్చింది

జూలై నెలలో ఉత్తర కొరియాను వరదలు ముంచెత్తాయి, ఈ వరద చాంగాంగ్ ప్రావిన్స్‌లో భారీ వినాశనాన్ని కలిగించింది. ఈ విపత్తులో 4 వేల మంది ప్రాణాలు కోల్పోయారు, వరదల్లో ప్రజల ఇళ్లు ధ్వంసమయ్యాయి. చాలా మంది ప్రజలు తమ ఇళ్లను వదిలి ఇతర ప్రాంతాలకు వెళ్లవలసి వచ్చింది.

30 మంది అధికారులను ఉరితీశారు

దక్షిణ కొరియా మీడియా ఈ విషయంపై స్పందిస్తూ .. ఉత్తర కొరియా అధికారులు వరదలను ఆపడానికి చర్యలు తీసుకోగలరు. అయితే నిర్లక్ష్యం వహించిన ఉత్తర కొరియా అధికారులందరిపై కఠిన చర్యలు తీసుకుంటామని.. కానీ వారికి కఠినంగా శిక్షించబడుతుందని పేర్కొంది. ఈ ప్రమాదానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాల్సి ఉంటుందని ఉత్తర కొరియాని ఉటంకిస్తూ దక్షిణ కొరియా మీడియా పేర్కొంది. కొరియా అధికారి

దేశానికి ఎంత నష్టం వచ్చిందంటే

జూలైలో దేశంలో సంభవించిన వరదలను ఆపలేకపోయిన అధికారులను కఠినంగా శిక్షించాలని ఆ దేశ అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఆదేశించినట్లు ఆ దేశ ఉత్తర కొరియా సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ (కెసిఎన్ఎ) నివేదించింది. ఉత్తర కొరియా మీడియా ప్రకారం జూలై నెలలో దేశంలో సంభవించిన ప్రకృతి విపత్తులో, వరదలో 4 వేలకు పైగా ఇళ్లు కొట్టుకుపోగా, 7,410 ఎకరాల భూమి నాశనమైంది. అంతేకాకుండా రైల్వేలు, రోడ్లు కూడా దెబ్బతిన్నాయి.

## యాక్టివ్ మోడ్‌లోకి లాలూ యాదవ్.. ఒక్కసారిగా హీటెక్కిన పాలిటిక్స్..

# వరుస భేటీలు దేనికి సంకేతం?



ఢిల్లీ : బీహార్ రాజకీయాల్లో మరోసారి 'పొలిటికల్ గేమ్' జరగబోతుందా? సింగపూర్ నుంచి ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ ఆరోగ్య పరీక్షలు చేయించుకుని తిరిగి రావడంతో బీహార్‌లో రాజకీయ గందరగోళం నెలకొంది. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, అసెంబ్లీ ప్రతిపక్ష నేత తేజస్వీ యాదవ్ మంగళవారం(సెప్టెంబర్ 3) సమావేశమయ్యారు. ఇప్పుడు రెండవ రోజు, %=జీణ% ఎమ్మెల్యేలు, శాసనమండలి సభ్యులు, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులతో లాలూ ప్రసాద్ యాదవ్ సమావేశమవుతున్నారు. ఈ పరిస్థితులన్నింటిని గమనిస్తుంటే, రాష్ట్రంలో కొత్త ప్రయోగానికి స్క్రిప్ట్ రాసుకుంటున్నట్లు కనిపిస్తోంది. మంగళవారం ముఖ్యమంత్రి సచివాలయంలో సీఎం నితీశ్‌కుమార్, మాజీ డిప్యూటీ సీఎం తేజస్వీ యాదవ్ సమావేశమయ్యారు. నితీష్-తేజస్విల ఈ వన్ టు వన్ భేటీ అకస్మాత్తుగా జరగలేదు కానీ ప్లాన్ చేసిందే అంటున్నారు పార్టీ వర్గాలు. బీహార్‌లో సమాచార కమిషనర్ నియామకంపై చర్చించేందుకు ఇరువురు నేతలు సమావేశమయ్యారు. సమాచార కమిషనర్ నియామకం కోసం ఏర్పాటు చేసిన కమిటీలో ముఖ్యమంత్రితోపాటు, అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు, కేబినెట్ మంత్రి కూడా ఉన్నారు. అందుకే ఇద్దరు నేతలూ సమావేశమయ్యారు. అయితే సమాచార కమిషనర్ పేర్ల గురించి చర్చించడానికి బదులుగా, కొత్త పొలిటికల్ కెమిస్ట్రీని సృష్టించడంపై రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే, ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌ను కలిసిన తర్వాత తేజస్వి యాదవ్ బయటకు వచ్చినప్పుడు, అతను స్వయంగా మొత్తం పరిస్థితిని ముందుకు తీసుకువచ్చాడు. విలేకరులతో మాట్లాడుతూ.. కొన్ని నియామకాలు జరగాల్సి ఉందని, దీనిపై ముఖ్యమంత్రితో చర్చించామన్నారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం అధికారికంగా సమాచారం ఇవ్వనుంది. 65 శాతం రిజర్వేషన్లను రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చే అంశంపై సీఎంతో మాట్లాడినట్లు తేజస్వి తెలిపారు. అయితే ఈ అంశం కోర్టులో ఉందని, దీనిపై తాను కోర్టును ఆశ్రయించినట్లు తేజస్వీ తెలిపారు. ప్రభుత్వం తన అభిప్రాయాలను కోర్టులో తెలియజేయాలని, తాను కూడా తన అభిప్రాయాలను తెలియజేస్తానని అన్నారు.


### యాక్టివ్ మోడ్‌లోకి లాలూ యాదవ్

మరోవైపు తన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమావేశాన్ని ఏర్పాటు చేయాలని లాలూ యాదవ్ ఆదేశాలు జారీ చేశారు. బుధవారం(సెప్టెంబర్ 4) జరిగే సమావేశంలో తన ఎమ్మెల్యేలతో పాటు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన శాసనమండలి సభ్యులు, అభ్యర్థులను లాలూ యాదవ్ పిలిచారు. పార్టీ సంస్థాగతాన్ని బలోపేతం చేసేందుకు అందరికి పిలుపునిచ్చినట్లు ఆర్జేడీ వర్గాలు పేర్కొన్నాయి. తేజస్వీ యాదవ్ సెప్టెంబర్ 10 నుంచి బీహార్‌లో అభర్ యాత్ర ప్రారంభించనున్నారు. లాలూ యాదవ్ తన పర్యటనను విజయవంతం చేసేందుకు వ్యూహారచన చేయడం ప్రారంభించారని, అందుకే ఆర్జేడీ తన నేతలతో బుధవారం సమావేశాన్ని ఏర్పాటు చేసిందని భావిస్తున్నారు. ఒకవైపు బీహార్ సెక్రటేరియట్‌లో నితీష్, తేజస్విలు సమావేశమవుతుండగా, మరోవైపు లాలూ యాదవ్ తన నేతలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. నితీష్, తేజస్విల భేటీకి అనేక కారణాలు చెబుతున్నప్పటికీ ఈ భేటీ ఒక్కసారిగా బీహార్‌లో రాజకీయ ఉత్కంఠకు తెర లేచినట్లైంది. సమాచార కమిషనర్ నియామకమే ఈ సమావేశం ఉద్దేశమని తేజస్వి చెప్పారు. ఇది జరిగిన తర్వాత కూడా కేవలం సమాచార కమిషనర్ నియామకానికే పరిమితం కాలేదన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై కూడా ఇరువురు నేతల మధ్య చర్చ జరిగినట్లు రాజకీయ నిపుణులు భావిస్తున్నారు. బీహార్‌లో పొలిటికల్ గేమ్ గురించి ఊహాగానాలు జరుగుతున్నాయి. ఎందుకంటే 2022 లో తేజస్వి, నితీష్ మధ్య అలాంటి సమావేశాలు జరిగాయి. ఆపై రాష్ట్ర రాజకీయ ఆట మారిపోయింది. అదే సమయంలో తేజస్వి యాదవ్ కుల గణన చేయాలనే డిమాండ్‌తో నితీష్‌ను కలిశారు. తేజస్వి డిమాండ్ సహేతుకమైనదని నితీశ్ భావించారు. దీని తరువాత, దీనికి సంబంధించి రెండవ సమావేశం కూడా జరిగింది. దీంతో నితీష్ కుమార్ ఎన్డీయే నుంచి పార్టీ మారి మహాకూటమిలో చేరారు. బీహార్‌లో మహాకూటమి ప్రభుత్వం ఏర్పడింది. నితీష్ కుమార్, తేజస్వి యాదవ్ మధ్య మరోసారి భేటీ జరిగింది. నితీష్ కుమార్ ఎన్డీయే శిబిరంలో చేరిన ఎనిమిది నెలల తర్వాత తేజస్వి యాదవ్‌తో వన్ టు వన్ సమావేశం జరిగింది. అయితే లోక్‌సభ ఎన్నికల అనంతరం పాట్నా నుంచి ఢిల్లీకి వస్తున్న విమానంలో వారిద్దరూ కలిసి కనిపించారు. ఇద్దరు రాజకీయ నాయకులు కలిస్తే కేవలం ఎజెండాపైనే చర్చించుకోరని, ఒకరి యోగక్షేమాలు మరొకరు ఆరా తీయరని రాష్ట్ర సమాచార కమిషనర్ అంశంపై నితీష్-తేజస్వీల భేటీపై రాజకీయ విశ్లేషకులు వాదిస్తున్నారు. వారు రాజకీయ విషయాలు, రాజకీయ సమీకరణాలపై కూడా ఒకరి మనస్సును మరొకరు తీసుకుంటారు. అందుకే నితీష్ %-% తేజస్వి మధ్య భేటీ రాజకీయ అర్థం మారుతోందంటున్నారు నిపుణులు. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ సింగపూర్‌లో హెల్త్ చెకప్ చేయించుకుని తిరిగి వచ్చిన తర్వాత యాక్టివ్‌గా ఉన్నారు. రాగానే ఆయన రాజకీయ కార్యకలాపాలు కూడా జోరందుకున్నాయి. తేజస్వి యాదవ్ బీహార్ పర్యటనకు వెళ్లనున్నారు. దీనికి ముందు సెప్టెంబర్ 4న పాట్నాలో ఆర్జేడీ తన ఎమ్మెల్యేలు, లెజిస్లేటివ్ కౌన్సిలర్లందరితో సమావేశాన్ని ఏర్పాటు చేసింది. పాట్నాకు చేరుకునే నేతల ప్రక్రియ కూడా మొదలైంది. ఇలాంటి పరిస్థితుల్లో రాజకీయంగా ఊహాగానాలు కూడా వస్తున్నాయి. మొత్తానికి వేగంగా మారుతున్న రాజకీయ భేటీలు బీహార్‌లో ఏ మలుపు తిప్పుతాయో వేచి చూడాల్సిందే..!

## విధిరాతకు ఎదురీది పారిస్‌లో సత్తాచాటిన తెలంగాణ బిడ్డ..

# సీఎం రేవంత్, మంత్రి సీతక్క అభినందనలు






పారాలింపిక్స్‌లో భారత్ చరిత్రాత్మక ప్రదర్శన చేసింది. ఇప్పటి వరకు పారాలింపిక్ గేమ్స్‌లో ఇప్పటి వరకు 16 పతకాలు వచ్చాయి. పతకాలు వచ్చేందుకు ఆస్కారం వచ్చింది. మహిళల 400 మీటర్ల టీ20 రేసులో స్ప్రింటర్ జ్యోతి జీవన్‌జీ భారత్‌కు కాంస్య పతకాన్ని అందించింది. 21 ఏళ్ల ఈ అథ్లెట్ ఫైనల్లో 55.82 సెకన్లలో రేసును పూర్తి చేసి సంచలనం సృష్టించింది. ఆమె ఉక్రెయిన్, టర్కియే అథ్లెట్ల కంటే వెనుకబడి ఉంది. తెలంగాణ వాసి అయిన దీప్తి వరంగల్ జిల్లా కల్లెడ గ్రామంలో జన్మించింది. చిన్నప్పటి నుంచి అథ్లెటిక్స్‌పై ఆసక్తి ఉండేది. పుట్టినప్పటి నుంచి మేధస్సు బలహీనంగా ఉండడంతో గ్రామస్తులు, బంధువుల హేళనలు వినాల్సి వచ్చింది. అన్ని కష్టాలను అధిగమించి అంతర్జాతీయ స్థాయిలో తనదైన ముద్ర వేసింది. ఇందులో జాతీయ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ కీలక పాత్ర పోషించారు. అతని సలహా దీప్తి ప్రపంచాన్నే మార్చేసింది. మంగళవారం (సెప్టెంబర్ 4) రాత్రి జ్యోతి జీవన్‌జీ కాంస్య పతకాన్ని గెలుచుకుంది. ఆమె తండ్రి ట్రక్ క్లీనర్ జీవన్‌జీ యాదగిరి తన ఇంటికి తిరిగి వచ్చి, భార్య ధనలక్ష్మి జీవన్‌జీతో సెలబ్రేట్ చేసుకున్నాడు. సెప్టెంబరు 27, 2003న గ్రామంలోని డిస్పెన్సరీలో ఈ దంపతులకు మొదటి బిడ్డ జన్మించింది. అమ్మాయి తల చిన్నది, ముఖం అసాధారణంగా ఉంది. పెదవులు పగిలిపోయి, ముక్కు కూడా సరిగ్గా లేదు. తమ బిడ్డ రూపంపై ఆ దంపతులు గ్రామస్థులు, బంధువుల నుంచి దూషణలు ఎదుర్కొన్నారు. 5 వేలకు పైగా జనాభా ఉన్న ఈ గ్రామ వాసులు పత్తితో పాటు మామిడి సాగుపై ఆధారపడి జీవిస్తున్నారు. జీవన్ జీ కుటుంబానికి అర ఎకరం పొలం ఉంది.

భూమిలో కొంత భాగాన్ని విక్రయించి..

యాదగిరి గ్రామ పొలాల్లో కూలీగా పనిచేసి అదనపు ఆదాయాన్ని పొందేవాడు. అయితే, అతని తండ్రి రామచంద్రయ్య మరణంతో కుటుంబం తమ భూమిలో కొంత భాగాన్ని అమ్ముకోవాల్సి వచ్చింది. దీప్తి తల్లి మాట్లాడుతూ, "దీప్తి పుట్టినప్పుడు, గ్రామస్థులు, మా బంధువులు కొందరు ఆమెను కించపరిచేలా మాట్లాడారు. ఆమెను అనాథాశ్రమానికి ఇవ్వాలని చాలా మంది సూచించారు. ఆమె పెరిగేకొద్దీ, ఆమె శారీరకంగా చురుకుగా ఉండేది. కానీ, ఇతర పిల్లలు ఆమెను ఆటపట్టించినప్పుడు భావోద్వేగానికి గురవుతుంది' అంటూ చెప్పుకొచ్చింది. దీప్తి గురించి తల్లి మాట్లాడుతూ, "ఆమె తన చెల్లెలు అమూల్యతో ఆడుకోవడం, ఆమెతో బెల్లం కలిపిన అన్నం తినేందుకు ఇష్టపడేదని తెలిపింది. 2000ల చివరలో దీప్తిని గ్రామంలోని రూరల్ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ పాఠశాలలో చేర్పించారు. స్కూల్ గ్రౌండ్‌లో స్నేహితులతో కలిసి నడుస్తున్న దీప్తిని పీఈ టీచర్ బియాని వెంకటేశ్వర్లు చూశాడు. దీప్తి ట్రాక్‌పై పరుగెత్తడాన్ని చూసి ఆమెకు సహాయం చేయాలని కోచ్ పాఠశాల యజమాని రామ్మోహన్ రావును అభ్యర్థించాడు. ఆమె పాఠశాల స్థాయిలో సామర్థ్యమున్న క్రీడాకారులతో పోటీ పడి 100 మీటర్లతో పాటు 200 మీటర్ల పరుగు పందెంలో కూడా పాల్గొంది.

పుల్లెల గోపీచంద్ సలహా..


, జాతీయ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్, దీప్తి శిక్షణను చూసికింద్రాబాద్‌లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఇంటలెక్చువల్లీ డిసేబుల్డ్ పర్సన్స్‌లో దీప్తిని పరీక్షించమని కోచ్‌కి సలహా ఇచ్చాడు. మూడు రోజుల పరీక్ష తర్వాత, పారా పోటీలలో పాల్గొనడానికి ఒకే చెప్పారు. ఈ క్రమంలో పారా నేషనల్స్‌లో పోటీ పడింది. ఆ తర్వాత మొరాకోలో జరిగిన వరల్డ్ పారా గ్రాండ్ ప్రిక్స్‌లో, అలాగే ఆస్ట్రేలియాలో జరిగిన పారా ఓషియానియా పసిఫిక్ గేమ్స్‌లో 400 మీటర్ల టైటిల్‌ను గెలుచుకుంది.

## రూ. 2,200 కోట్ల షేర్ మార్కెట్ భారీ కుంభకోణం..



**న్యూఢిల్లీ,:** దేశంలో సైబర్ క్రైమ్ కేసులు వేగంగా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా రూ. 2,200 కోట్ల భారీ కుంభకోణాన్ని అస్సాం పోలీసులు బట్టబయలు చేశారు. నివేదిక ప్రకారం, ఈ పెద్ద స్కామ్ చేయడానికి సైబర్ మోసగాళ్ళు ఆన్‌లైన్‌లో షేర్లలో పెట్టుబడి పెట్టడం ద్వారా డబ్బు సంపాదించవచ్చని ప్రజలను మోసగించారు. ఈ కేసును విచారిస్తున్న అస్సాం పోలీసులు ఇప్పటివరకు ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. అరెస్టయిన నిందితులను దిబ్రూఘర్‌కు చెందిన ఆన్‌లైన్ వ్యాపారవేత్త విశాల్ ఫుకాన్, గౌహతికి చెందిన స్వప్నిల్ దాస్ లుగా గుర్తించారు. వారి ఆకర్షణీయమైన జీవనశైలి ద్వారా, ఆన్‌లైన్ స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టడం ద్వారా 60 రోజుల్లో 30 శాతం లాభం పొందుతారనే మాయమాటలతో ఫుకాన్ ప్రజలను ట్రాప్ చేసేవాడు. ఈ మోసం చేయడానికి, అతను తన సొంతంగా అనేక నకిలీ కంపెనీలను సృష్టించాడు. అలాగే అస్సాంలోని చిత్ర పరిశ్రమలో డబ్బును పెట్టుబడి పెట్టాడు . ఈ స్కామ్ రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి ఉందని, భవిష్యత్తులో మరికొంత మంది నిందితులను అరెస్టు చేసే అవకాశం ఉందన్నారు పోలీసులు. ఫుకాన్ నెట్‌వర్క్‌తో కనెక్ట్ అయిన అస్సాం చిత్ర పరిశ్రమ కొరియోగ్రాఫర్ సమీ బోర్ కోసం వెతుకుతున్నారు పోలీసులు. దిబ్రూఘర్‌లో, పోలీసులు ఫుకాన్ ఇంటిపై దాడి చేసి ఈ కుంభకోణానికి సంబంధించిన అనేక ముఖ్యమైన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ స్కామ్ బహిర్గతం అయిన తర్వాత, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టడం, మరేదైనా స్కీమ్‌ల గురించి జాగ్రత్తగా ఉండాలని ప్రజలను కోరారు. మోసగాళ్ళు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు, మోసగాళ్లకు దూరంగా ఉండాలని ప్రజలను ఆయన కోరారు.

## బుడమేరు ఉగ్రరూపం.. రికార్డు స్థాయిలో నీటి ప్రవాహం..



**అమరావతి,:** కృష్ణాజిల్లా నందివాడ మండలంలో బుడమేరు ఉగ్రరూపం దాల్చింది. రికార్డు స్థాయిలో నీటి ప్రవాహం కొనసాగుతుంది. గత 30ఏళ్లలో బుడమేరు ఎన్నడు ఇంతటి ఉధృతంగా ప్రవహించలేదంటున్నారు అక్కడి ముంపు ప్రాంతాల ప్రజలు. పుట్టగుంటలో నాలుగు కిలోమీటర్ల మేర రోడ్డుకు ఇరువైపులా చొచ్చుకు వచ్చాయి వరద నీరు. దాంతో అనేక గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. అలాగే అరిపిరాలలో అత్యంత ప్రమాద స్థితిలో బుడమేరు ప్రవాహం కొనసాగుతుంది. అక్కడ కట్టకు అడుగు దూరంలో నీరు ప్రవహిస్తోంది. అంతకంతకూ పెరుగుతున్న వరద నీటితో భయాందోళనలో బుడమేరు పరివాహక గ్రామాల ప్రజలు ఉన్నారు. బోట్ల ద్వారా పంపు ప్రాంతాల ప్రజలను ఒడ్డుకు చేర్చడానికి ప్రయత్నిస్తున్నారు అధికారులు. 3వేల మందిని పునరావాస కేంద్రాలకు అధికారులు తరలించారు. వేలాది ఎకరాల వరి పంట నీట మునిగింది. పలు చోట్ల చేపల చెరువులకు గండ్లు పడ్డాయి. పుట్టగుంట వద్ద బుడమేరు వరద ఉధృతిని పరిశీలించారు కలెక్టర్ బాలాజీ, ఎస్పీ గంగాధరరావు. ఇక గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదేశాలతో.. బోట్ల ద్వారా ముంపు బాధిత ప్రజలకు ఆహారాన్ని అందిస్తున్నారు టీడీపీ నేతలు. బుడమేరు నీటి ఉధృతిపై అధికారులతో సమీక్షించారు కలెక్టర్ బాలాజీ. ప్రజలు పునరావాస కేంద్రాలకు రావాలని, ప్రభుత్వంతో ప్రజలందరూ సహకరించాలని కలెక్టర్ బాలాజీ కోరారు.

## తడిచిన ధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇచ్చాము..



**హైదరాబాద్, :** ఎక్కడైనా తడిచిన ధాన్యం ఉంటే కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇచ్చామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కట్టుకాచారంలో ఆయన మాట్లాడుతూ.. భారీ వర్షాల కారణంగా తెలంగాణా లోని పలు జిల్లాలు అతలాకుతలం అవుతున్నాయని అన్నారు. భారీ వరదల వల్ల రైతులకు తీవ్ర నష్టం జరిగిందని తెలిపారు. అర్ధరాత్రి వచ్చిన వరదలతో వేలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారని తెలిపారు. గడిచిన 100 సంవత్సరాల్లో ఈ ప్రాంతంలో ఇంత పెద్ద ఎత్తున వరదలు ఎప్పుడూ రాలేదన్నారు. వరదల వల్ల పంటలు నష్టపోయిన రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని తెలిపారు. ముఖ్యమంత్రి ఖమ్మం జిల్లాకు వచ్చి వరదల వల్ల ఏర్పడిన పరిస్థితి చూసారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు. వరదలను జాతీయ విపత్తుగా కేంద్ర ప్రభుత్వం స్వీకరించాలన్నారు. తెలంగాణ వ్యాప్తంగా 5438 కోట్ల రూపాయల నష్టం జరిగిందని అధికారులు అంచనా వేశారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే 2 వేల కోట్లు ఇచ్చి ఆదుకోవాలని ముఖ్యమంత్రి లేఖ రాశారని తెలిపారు. కేంద్రం ఆంధ్రప్రదేశ్ కి ఏవిధంగా సాయం చేస్తుందో తెలంగాణాకి కూడా అలాగే చేయాలని తెలిపారు. వరదలతో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఎక్కడైనా తడిచిన ధాన్యం ఉంటే కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇచ్చాము.

## ప్రకృతి విపత్తును అపగలిగే శక్తి ఎవరికీ లేదు..



హైదరాబాద్, : ప్రకృతి విపత్తును అపగలిగే శక్తి ఎవరికీ లేదని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. భారీ వర్షాలు ,విపత్కర పరిస్థితుల్లో ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రకృతి విలయ తాండవం చేస్తున్నప్పుడు మనమందరం జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నా ఎక్కువగా విపరీతమైన వర్షాలు పడుతున్నప్పుడు జాగ్రత్త చర్యలు తీసుకోండన్నారు. ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్యాబినెట్ మంత్రులు ,ఎమ్మెల్యేలు, ఎంపీలు పార్టీ మొత్తం పునరావాస కార్యక్రమాల్లో నిమగ్నమై ఉందన్నారు. రాజకీయం చేసే వారు రాజకీయం చేస్తుంటారు.. ప్రజలకు అండగా ఉండే బాధ్యత గల ప్రభుత్వంగా మేము అన్ని రకాల కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ప్రకృతి విపత్తును అపగలిగే శక్తి ఎవరికీ లేదన్నారు. దాని నుండి ఏవిధంగా నివారించుకోవాలి..ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి ప్రభుత్వం నుండి చెప్తున్నామన్నారు. నష్టాన్ని ఏ విధంగా పూడ్చుకోవాలని ప్రయత్నం చూస్తున్నాం..కేంద్రం నుండి సహకారం కోరుతున్నామన్నారు. మనం కూడా మన బాధ్యతగా కార్యక్రమాలు నిర్వహించుకునే ప్రయత్నం చేద్దామన్నారు. ఎక్కడైనా విపత్తు వస్తె రాష్ట్ర వ్యాప్తంగా అధికారులందరికి ఆదేశాలు ఇచ్చామన్నారు. అధికారులంతా స్థానికంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. పార్టీ శ్రేణులు ప్రజల్లో ఉండి సహాయ కార్యక్రమాల్లో ఉండాలని మా పార్టీ నాయకత్వాన్ని కోరిన్నామని, మేము కూడా నియోజకవర్గాల్లో ఎక్కడ కూడా ప్రజలకు ఇబ్బందులు లేకుండా పర్యవేక్షిస్తున్నామన్నారు. ప్రభుత్వం చేయడమే కాదు ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలు ప్రభుత్వానికి అండగా ఉంటూ సహకారాలు అందించాలన్నారు. ప్రజాపాలనలో ఈ ప్రభుత్వం మీ అందరికీ అండగా ఉంటుందని మాటఇస్తున్న అని తెలిపారు.

# సమాజమే బాధ్యతను విస్మరిస్తే..!?



మన దేశంలోని రాజకీయ పార్టీల నాయకులు వారు పురుషులైనా, మహిళలైనా తమ అధికార, రాజకీయ అవసరాలకు ఉపయోగపడుతుందనుకున్నప్పుడు మాత్రమే మహిళలపై జరుగుతున్న లైంగిక నేరాలకు వ్యతిరేకంగా మాట్లాడుతారు. పార్టీల వారీగా విడిపోయి ద్వంద్వ విధానాలతో అసలు విషయాన్ని పక్కదారి పట్టిస్తారు. కోల్‌కతాలో ట్రైనీ పీజీ వైద్యురాలిని వైద్యశాలలో నాలుగు గోడల మధ్య ఆటవికంగా హత్యాచారం చేసి చంపారు. ఇలాంటి ఘోరనేరాలపై కఠినంగా శిక్షలు విధించి కట్టడి చేయకపోతే ఇవి ఇంతటితోనే ఆగవు. అబ్బాయిలు ఇంటా, బయట నడుచుకొనే తీరు, మహిళలతో ఎలా ప్రవర్తించాలో కుటుంబంలో చెప్పలేకపోతున్నారు. పట్టించుకోని సమాజం. కట్టుతప్పిన విశృంఖల దశకు చేరిన మనుషుల ప్రవర్తనే కారణం. టెక్నాలజీ బాధితులకు, పేదలకు బాసటగా నిలిచిన నాడే ఆ టెక్నాలజీకి సార్థకత. ఇలా రెండు వైపులా పదునున్న కత్తి పట్టుకొని సమాజంలోని నైతిక విలువలను తుంచేస్తున్న తీరు ఎన్నటికీ మారుతుందో?

### హత్యాచారాలను అడ్డుకోలేమా?

మరోవైపు తనను కాపాడవలసిన తోటి వైద్యులే ట్రెయినీ డాక్టర్ చావును అసహజ మరణం అంటూ, ఆత్మహత్య కాదంటూ వాదిస్తున్నా ఆమె పంచనామాను మార్చి రాసిన తీరు దుర్మార్గం. సుమోటోగా కోర్టు జోక్యంతో దోషులను గుర్తిస్తున్నారు. ఇందులో పాలకుల పాపం ఏ మేరకో త్వరలో తేలనుంది. ఆ అమ్మాయిని కన్న తల్లిదండ్రుల దుఃఖం లోతు ఎంతో? కడుపు కోత బాధ బరువెంతో.. ఈ బాధను తీర్చే ఔషధాలు, కడుపు కోతకు తట్టుకునే పెయిన్ కిల్లర్లు, కన్నోల్ల కన్నీళ్లు ఇంకిపోయే ఆయింట్మెంట్ ఉంటే బాగుండని, విలువలు మరిచిన సమాజం ముందు ఏడ్చే బాధైనా తప్పేదనే వారి దీన వేదన అరణ్య రోదన కారాదు. ప్రభుత్వాలు ఓవైపు ఎన్ని చర్యలు చేపడుతున్నా మహిళలపై అత్యాచారాలకు అడ్డుకట్ట పడటం లేదు. మరోవైపు ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుల్లో మూడొంతుల మంది నిర్దోషులుగా విడుదలవుతున్నారు. హీనమైన ఈ నేరాల్లో శిక్షలు అరకొరగా ఉండటం మరీ దారుణం.

### శిక్ష పడుతుందనే భయం లేకనే..

మన రాష్ట్రంలోని 2022లోనే కోర్టుల్లో విచారణ పూర్తయి 609 అత్యాచారాల కేసుల్లో శిక్షలు పడగా 4,486 కేసులను కొట్టేశారు. మహిళలపై నేరాలను అరికట్టడానికి రాష్ట్రంలో చేపట్టిన అనేక చర్యలు మెరుగ్గా ఉన్నప్పటికీ, అత్యాచార నిందితులకు శిక్ష విషయంలో పరిస్థితి పేలవంగా ఉందంటున్నారు. 90 శాతం కేసుల్లో నిందితులు బాధితులకు తెలిసినవారే. బంధుమిత్రులు సర్ది చెప్తుండడంతో బాధితులు పునరాలోచనలో పడటంతో కేసులు వీగిపోతున్నాయి. 2023లో రాష్ట్రంలో నమోదైన అత్యాచార కేసుల్లో 69.18శాతం మంది పెళ్లి చేసుకుంటామని మభ్యపెట్టి లైంగిక చర్యలకు పాల్పడ్డారు. ప్రతి వ్యక్తి నుండి సమాజం వరకు పాలకుల నుంచి పాలితుల వరకు మీ ఇంట్లోనే ఈ సంఘటన జరిగిందని భావించి నిందితులకు కఠినమైన శిక్షలు పడేలా పాలకులపై ఒత్తిడి పెంచడి. బాధ్యతగా వ్యవహరిస్తే ఎంత పెద్ద సమస్యనైనా పరిష్కృతం అవుతుంది. ఆధునిక టెక్నాలజీని మనిషి మనుగడకు, నైతిక విలువలు పెంపుదలకు, విచక్షణతో కూడిన ప్రవర్తనకు తోడ్పడేలా వాడుకుందాం. మహిళను ఎదగనిద్దాం.. మానవత్వాన్ని పూజిద్దాం.

# సమగ్ర కులగణనను ప్రారంభించాలి



తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా అధికారంలోకి రాగానే ఓబీసీ రిజర్వేషన్లను 23 నుంచి 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చింది. ఆ హామీ నిలబెట్టుకునే సమయం వచ్చింది. సమగ్ర కులగణన వెంటనే ప్రారంభించి బీసీ రిజ్వేషన్లను 42% పెంచాలి. తెలంగాణలో కొత్తగా బీసీ కమిషన్ పేరిట ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. రాష్ట్రంలో కులగణన లేకుండా, రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితే మాత్రం ప్రజలు ఒప్పుకునే పరిస్థితిలో లేరని గుర్తించాలి. బీసీల సామాజిక, విద్య, ఆర్థిక, రాజకీయ ఎదుగుదలకు కులగణన ఓ గొప్ప అవకాశంగా మారాలి. ఓబీసీ కులాల లెక్కలు లేకపోవడం వలన అనేక సార్లు బీసీలకు ఎంతో అన్యాయం జరుగుతూ ఉంది. బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల కంటూ ఓ క్లారిటీ వస్తుంది. కులాలవారీగా జనాభా లెక్కలు ఉన్నప్పుడే అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందించే వీలు ఏర్పడుతుంది. బీసీ కులాలను ఉప కులాలుగా విభజించటం వీలవుతుంది. క్రిమిలేయర్‌ను కూడా సమర్థవంతంగా అమలుచేసే అవకాశం ఉంటుంది. కులజనగణన వలన మాత్రమే ఓబీసీ కులాలకు సమానత్వం, సామాజిక న్యాయం అందుతాయి. జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచవ చ్చు. కులగణన ఈ దేశానికి ఒక దశ, దిశను నిర్దేశిస్తుంది.

### పార్లమెంట్‌లో బీసీ బిల్లు ఎప్పుడు?

గత కొన్ని సంవత్సరాలుగా బీసీలు, బీసీ బిల్లు కోసం ఉద్యమిస్తుంటే కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం కనీసం పట్టించుకోవడం లేదు. బీసీ అట్రాసిటీ చట్టం కూడా తీసుకుని వచ్చి బీసీలకు రక్షణ కల్పించాలి. కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జనగణనలో బీసీ జనగణన చేపట్టాలి. పంచాయతీరాజ్ వ్యవస్థలో రిజర్వేషన్లను 52 శాతం పెంచాలి. దీనిపై బీసీలంతా ఏకతాటిపై వచ్చి ఉద్యమించేలా జాతీయ బీసీ దళ్ కార్యాచరణను సిద్ధం చేసింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 7 దశాబ్దాలు దాటినా జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న బీసీలకు చట్ట సభల్లో 10 శాతం కూడా ప్రాతినిధ్యం దక్కలేదు. బీసీలు చట్ట సభల్లో అడుగు పెట్టాలంటే కేవలం రిజర్వేషన్లతోనే సాధ్యమవుతుంది. మోడీ పాలనలో బీసీ వర్గాల సంక్షేమం కోసం చేసింది ఏమీ లేదు. కేంద్రాన్ని ఎన్నిసార్లు అడిగినా బీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయలేదు.

### బీసీలకు రిజర్వేషన్లను పెంచాలి

స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలి. ఇంటింటి సర్వే ఎప్పుడు మొదలవుతుందా? అని తెలంగాణ ప్రజలు చూస్తూ ఉన్నారు. రిజర్వేషన్‌ను అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను అమలు చేయాల్సిందే. అప్పుడే ప్రజల సంపూర్ణ మద్దతు లభిస్తుంది. రాహుల్ గాంధీ మాటకు విలువ ఇచ్చి తెలంగాణలో వేగంగా కులగణన కార్యక్రమాన్ని చేపట్టాలి. కులగణన అనేది బీసీల జన్మహక్కు.. కులగణన చేపట్టకపోతే పార్టీలకతీతంగా సామూహిక నిరాహార దీక్షలు, ధర్నాలకు దిగబోతున్నాం. తరతరాలుగా బీసీలకు అన్యాయం జరుగుతోంది.. వారిని ఇప్పటికే ఎన్నో పార్టీలు మోసం చేశాయి. దయచేసి ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఆ లిస్టులోకి చేరకూడదని చేతులు జోడించి వేడుకుంటున్నాము. దేశంలో 51 శాతం జనాభా ఉన్న బీసీలకు 23 శాతం రిజర్వేషన్లు కూడా లేవు. బిహార్‌లో 5 వారాల్లోనే కులగణన చేశారనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. పార్టీలకు అతీతంగా బీసీ నాయకులు, సంఘాలు అందరూ ఏకమవ్వాలి. తెలంగాణలో కొత్తగా బీసీ కమిషన్ పేరిట ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. బీసీ కమిషన్‌కు కొత్తగా పాలకమండలిలో రాజకీయ నాయకులతో భర్తీ చేస్తే ప్రభుత్వం ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉంది. బీసీ కమిషన్ పాలకమండలిలో నిపుణులు లేకుండా నియామకాలు జరిపితే ఉత్పన్నమయ్యే సమస్యలు అన్నీ ఇన్నీ కావు. కాబట్టి, ఎవరైతే బీసీల కోసం తెలంగాణలో పాటు పడుతున్నారో, గత కొన్ని సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్నారో.. వారిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి, సముచిత స్థానం కల్పిస్తుందని భావిస్తున్నాను.

# మాకూ కావాలి హైడ్రా..



మనిషి ప్రకృతి ముందు ఎంత అల్పుడో మొన్న కేరళలోని వయనాడ్ బీభత్సం తెలియజేస్తే.. బెజవాడ వరదలు మరోసారి కన్నెర్ర జేశాయి. ముఖ్యంగా విజయవాడ సిటీ మధ్యలో ప్రవహించే బుడమేరు నాలుగు జిల్లాల ప్రజలను బెంబేలెత్తిస్తోంది. విజయవాడ సిటీ అయితే రెండు రోజులుగా నిద్ర పోవడం లేదు. సగానికిపైనే నగరం మొత్తం నీటిలో మునిగిపోయింది. విజయవాడ శివారు గ్రామాలు, ఏరియాలు పూర్తిగా బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. ఇక సింగ్‌నగర్, రామకృష్ణాపురం, నందమూరినగర్, విజయవాడ వన్‌టౌన్, కృష్ణలంక, ఇబ్రహీంపట్నంలలో ఇళ్ల లోకి నీరు చేరిపోయింది. రామవరప్పాడు రైల్వే స్టేషన్ అయితే మొత్తానికి నీట మునిగింది. బుడమేరు వాగు తన విశ్వరూపాన్ని చూపిస్తోంది. దాని కట్ట తెగిపోవడంతో విజయవాడను ముంచెత్తింది. చాలామంది ప్రజలు మునిగిపోయిన ఇళ్లలోనే ఇంకా చిక్కుకుపోయారు. వారిని కాపాడటానికి కేంద్రం నుంచి ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, స్పీడ్ బోట్లు, హెలికాప్టర్లు ప్రత్యేకంగా విజయవాడ చేరుకున్నాయి. ఇంతటి విధ్వంసాన్ని సృష్టించిన బుడమేరు కథేంటి. దానివరదను ఎందుకు అంచనా వేయలేకపోయారు? అనే విషయాల్లోకి వెళితే చాలా అంశాలు బయటకు వస్తాయి.

### బుడమేరు -బెజవాడ దుఃఖ దాయని

బుడమేరు అనేది మైలవరం కొండల్లో పుట్టిన ఒక పెద్ద వాగు. అయితే చరిత్రలో చాలా ఏళ్ల నుంచి దానిని నదిగానే పరిగణిస్తూ వచ్చారు. ఏడాది పొడువునా ఏదో ఒక స్థాయిలో దీన్లో నీళ్లు ఉంటాయి. కృష్ణా, గోదావరి పరివాహక ప్రాంతాల మధ్య విస్తరించి ఉన్న అతిపెద్ద మంచినీటి సరస్సు. కొల్లేరుకు నీటిని సప్లయి చేసే అతి ముఖ్యమైన వాగుల్లో ఇది ఒకటి. పుట్టిన ప్రాంతం నుంచి దాదాపు 170 కిలోమీటర్ల దూరం ప్రవహించే బుడమేరులో ఏటా 10 వేల నుంచి 11 వేల క్యూసెక్కుల వరకు నీరు ప్రవహిస్తూ ఉంటుంది. అయితే 2005 ప్రాంతంలో వచ్చిన వర్షాలకు బుడమేరులో ఏకంగా 75 వేల క్యూసెక్కుల నీరు ప్రవహించిందని చెబుతారు. అప్పుడే విజయవాడ చాలా వరకూ దెబ్బతింది. ఆ తరువాత 2009లో మరోసారి అలాంటి పరిస్థితే ఎదురైంది. బుడమేరు వాగు తన ప్రయాణంలో చాలా మలుపులు మెలికలు తిరుగుతూ ఉంటుంది. దానివల్ల ఎక్కువ ప్రవాహం వచ్చినపుడు అది గట్టు దాటి చుట్టూ ఉన్న ప్రాంతాలకు చేరిపోతూ ఉండేది. అందుకే ఈ నదికి బెజవాడ దుఃఖ:దాయని అని పేరు పడింది.



### 20 ఏళ్ల నిర్లక్ష్యానికి చెల్లిస్తున్న మూల్యం..

సరిగ్గా 20ఏళ్ల తర్వాత విజయవాడ నగరం ముంపుకు గురైంది. వాగులు, వంకలు ఆక్రమణకు గురైతే ప్రకృతి కన్నెర చేస్తుందని మరోసారి రుజువైంది. 20 ఏళ్ల క్రితం చేపట్టిన ఆపరేషన్ కొల్లేరు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో నేడు దానికి మూల్యం చెల్లించుకుంటున్నారు. బుడమేరు ఆక్రమణలే విజయవాడకు శాపంగా మారాయి. 20 ఏళ్లలో విజయవాడ నగరం ఊహించని వేగంగా విస్తరించడం, బుడమేరు ప్రవాహ మార్గాన్ని కబ్జా చేయడమే ప్రస్తుత పరిస్థితికి కారణమైంది. ఖమ్మం జిల్లాలో పుట్టే బుడమేరు ఏటా సాధారణ సీజన్‌లో గరిష్టంగా 11వేల క్యూసెక్కుల ప్రవాహంతో ప్రవహిస్తుంది. 2005లో అది 70 వేల క్యూసెక్కులకు చేరింది. బుడమేరు ప్రవాహాన్నినియంత్రించడానికి వెలగలేరు వద్ద ఓ రెగ్యులేటర్‌ను కూడా 70వ దశకంలో నిర్మించారు. వెలగలేరు మీదుగా ఇబ్రహీంపట్నం, గొల్లపూడి, విజయవాడ రూరల్ మీదుగా నగరంలోకి ఇది ప్రవేశిస్తోంది. బుడమేరు ప్రవాహాన్ని కట్టడి చేయాలంటే దానిని మళ్లించడం ఒక్కటే మార్గమని భావించారు.

### యూటీలు సవరించకుండా

బుడమేరు ఉగ్రరూపం దాల్చినపుడు నీటి ప్రవాహానికి అనుగుణంగా పలు చోట్ల మలుపులు ఏర్పడ్డాయి. రెండు, మూడు దశాబ్దాల క్రితం నాలుగైదేళ్ల క్రితం బుడమేరుకు వరదలు వచ్చినా పంట పొలాలు మాత్రమే నీట మునిగేవి. బుడమేరు ప్రవాహంలో ఉన్న మలుపులు నీటి సహజ ప్రవాహ వేగాన్ని తగ్గించి ఊళ్లను ముంచెత్తుతున్నాయని, విజయవాడ, నిడమానూరు ప్రాంతాల్లో ఉన్న "యూ" టర్నింగ్‌లను సవరించాలని 20ఏళ్ల క్రితమే ఇరిగేషన్ శాఖ ప్రతిపాదించింది. 2008 నుంచి విజయవాడ రూరల్ మండలంలో వేగంగా నిర్మాణాలు విస్తరించాయి. రాష్ట్ర విభజన తర్వాత ఏకంగా నగరంలో మరో కొత్త ప్రాంతాలు ఏర్పడ్డాయి. విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం పరిధిలో న్యూ రాజరాజేశ్వరిపేట ఎక్స్‌టెన్షన్, నందమూరి నగర్ వంటి ప్రాంతాలు విస్తరించాయి. అంతకు ముందు అదంతా బుడమేరు పరివాహక ప్రాంతమనే సంగతిని పూర్తిగా విస్మరించారు. 2005లో చేపట్టిన బుడమేరు డైవర్షన్ పనులు పూర్తిగా అటకెక్కిన సంగతి కూడా ప్రజా ప్రతినిధులు విస్మరించారు. బుడమేరు ప్రవాహం విజయవాడ నగరంలోకి రాకుండా ఏర్పాటు చేసిన కరకట్టను 2008 నుంచి పూర్తిగా ధ్వంసం చేసి ఇళ్ల నిర్మాణం చేపట్టారు. ఈ కరకట్ట ఇప్పుడు ఆనవాళ్లు కూడా లేకుండా పోయింది. సుందరీకరణ పేరుతో నగరానికి రక్షణగా ఏర్పాటు చేసిన వ్యవస్థల్ని యథేచ్ఛగా ధ్వంసం చేశారు.

### వరద ప్రమాదం తప్పించేందుకు..

ఈ ప్రకృతి విపత్తు నుంచి గుణపాఠం నేర్చుకుని బుడమేరును అధునీకరించే దిశగా ప్రయత్నాలు సాగాలి. సాగు తాగునీటి అవసరాలకు అనుగుణంగా బుడమేరు ప్రాజెక్టును నీటి పారుదల నిపుణుల సలహా మేరకు డి.పి.ఆర్ రూపొందించి దానిని క్రియాశీలకం చెయ్యాలి. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న హైడ్రా లాంటి వ్యవస్థను ఆంధ్రప్రదేశ్‌లోనూ అమలు చెయ్యాలి. రాజధాని నగరాన్ని విజయవాడ నగరాన్ని వరద ప్రమాదం నుంచి తప్పించే శాశ్వత ప్రయత్నం ప్రభుత్వం ముందున్న సవాలు. వీటిని త్వరగా అధికమించితే ప్రకృతి విపత్తుల నుంచి కొంత వరకైనా ప్రజలను రక్షించవచ్చు. కృష్ణానది కరకట్ట, బడమేరు, అధునీకరణతో పాటు విజయవాడ కాల్వలను సైతం పునరుద్ధరించాలి, పూడిక గుర్రపుడెక్కలను తొలగించి ఆ ప్రాంతంలో అక్రమ నిర్మాణాలను గుర్తించి వాటిని తొలగిస్తేనే శాశ్వత పరిష్కారం.